ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

సంపుటి: 2 సంచిక: 108 * సికిందరాబాద్, 20-1-1962 శనివారం * 4 పేజీలు 7 నయా పైసలు

సెకండుకు 80 లక్షల పోటోలు తీసే కెమెరా

లండన్, జనవరి 19

సెకండుకు 80 లక్షల వత్రేములపై చిత్రాలను తీయటానికి వీలుకల్పించేటు అత్యధిక వేగంతో పనిచేసే కెమెరాను ఈ నెల 15వ తేదీనుంచి జరుగుతున్న ఫిజిక్రీ సంస్థ ప్రదర్శనలో ఉంచారు. అమెరికా అణుశక్తి సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు ఈ కెమెరాను రూపొందించారు.

కూలీ వేషంలో రాజకుమారుడు

లండన్ జనవరి 19

వైఖరియాలో ఇనోబియో తెగకు రాజకుమారుడైన డేవిడ్ వైట్ కిన్నన్ వెలవులలో ఇంగ్లాండులోని చిచెస్టర్ ఫ్యాక్టరీలో కార్మికుడుగా పని చేస్తాడు కాని ఈ రహస్యం ఒక్కఅతనికే తెలుసు అంతా అతన్ని కార్మికుడనే అనుకుంటారు

మిగతా నియోజక వర్గాల కాంగ్రెస్ అభ్యర్థులపై తుది నిర్ణయం

వ్యవసాయ పనులకు ఇచ్చే ఋణాలు

వాయిదాలలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జనవరి 18

పేద పాడిదల సౌకర్యం, వ్యవసాయ పనులకు గాను ఇస్తున్న ఋణాలు ఇప్పటి వలె ఒకే మొత్తంగా కాక రెండు మూడు వాయిదాలలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది

ఈ నిర్ణయానికి అనుగుణంగా 1988 వ సంవత్సరపు మద్రాస్ భూమి అభివృద్ధి, వ్యవసాయదారుల ఋణాలకు సంబంధించిన నియమా లకి తగు సవరణ కూడా ప్రతిపాదించడమయింది

సవరించబడిన నియమం ప్రకారం అది వరకు యిచ్చిన మొత్తాన్ని సక్రమంగా ఖర్చు పెడితేగాని తరువాత వాయిదాలపై డబ్బు యివ్వకూడదు

ఈ నియమాలకి కింద యిచ్చే పనులకు యిస్తున్న ఋణాలు ఒకే మొత్తంలో చెల్లిస్తారు

రేవాడ పథకం

మంజూరీకై నిరశన దీక్ష

హైదరాబాద్, జనవరి 19

ఆనందపురం ఇరిగేషన్ సంఘ సభ్యుడు శ్రీ బొంతి అప్పయ్య సంఘటన, విశాఖపట్నం జోడ రంతాలూకాలోని రేవాడ పిటి ప్రాజెక్టుల పథకం మంజూరు కావడంకు వీరవసగా ఎన్నటి నుంచి నిరాహార దీక్షను చూపినట్లు ఇక్కడికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ పథకం ఈనెల 18వ తేదీలోగా మంజూరు చేయని పక్షాన నిరశన దీక్షను ప్రారంభిస్తానని ఆయన ముఖ్య మంత్రికి ఒక మెమోరాండాన్ని పంపాడు. మంజూరు కానందుకు నిరసనగా రాయవాడ గ్రామంలోని రామమండపంలో ఆయన నిరశన దీక్షను ప్రారంభించాడు

మార్మగోవాకు నీటి సరఫరా

బొంబాయి జనవరి 19

మార్మగోవాలో నీటి సరఫరా ఏర్పాట్లు పూర్తయినాయి గాస్కోడిగామా నేడు పూర్తిగా నీటి సరఫరా ప్రారంభమైనది మార్మగోవాకు నీటి సరఫరా వచ్చే ఆదివారం నుంచి ప్రారంభ పవుతుంది.

శ్రీ పళ్ళంరాజు ప్రకటన

ద్రోణాచలం నుంచి అసెంబ్లీకి శ్రీ సంజీవరెడ్డి పోటీ

(మన విలేఖరి)

హైదరాబాదు జనవరి 19

రాష్ట్రంలో లోగడ నిర్ణయించిన అభ్యర్థులు పోగా మిగిలిన కాంగ్రెసు అభ్యర్థులపై నిర్ణయాన్ని పి.సి.సి. అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు నేడు ప్రకటించారు. శ్రీ సంజీవరెడ్డితో పంపించినపిమ్మట మిగతా అభ్యర్థులను నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ క్రింది నియోజక వర్గాలకు ఈ క్రింద పేర్కొనబడిన అభ్యర్థులు నిర్ణయించబడ్డారు:

అసెంబ్లీ

బొబ్బిలి: పెంటు లక్ష్మీనాయుడు

అత్తిలి: వి. కనకరత్నం

గుంటూరు (2): దెబ్రోల హనుమయ్య

బుచి, రెడ్డిపాలెం: యం. నాదాన్ (షెడ్యుల్డ్ కాస్ట్)

పలమనేరు: కె. నంజప్ప (రిజర్వ్)

నిరిపూర్: జి. సంజీవ రెడ్డి

బూర్గంపాడు: కారం రామయ్య (షెడ్యూల్డ్ ట్రైబ్స్)

దోణాచలం: నిలం సంజీవ రెడ్డి

ఖమ్మం: సుపా శ్రీనివాసరావు

ఆలేరు: పున్నారెడ్డి

అనకాపురం: (లోక్ సభ) శ్రీమతి యశోదారెడ్డి

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ద్రోణాచలం, కాళహస్తి నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ వాదులు వరప్పరం సంప్రదించుకుని, తమ ద్రోణాచలం నుంచే పోటీ చేయాలని నిశ్చయించారని, అందుకు తను సమ్మతించానని చెప్పారు. ముఖ్యమంత్రి సంజీవయ్య అసెంబ్లీకి పోటీచేసేవిషయంపై మీ అభిప్రాయం చెబుతారా అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, దానిపై వ్యాఖ్య చేయడానికి ఆయన నిరాకరించారు.

సంజీవరెడ్డి నామినేషన్ దాఖలు

కర్నూలు జిల్లా నిద్రోణాచలం నియోజక వర్గంలో తన నామినేషన్ దాఖలు చేశానని శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేఖరులకు తెలిపారు. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో పర్యటన ముగించుకొని శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడికి తిరిగివచ్చారు. నిన్న రాత్రి హైదరాబాదుకు రైలులో బయలుదేరడానికి ముందు తన నామినేషన్ ఎత్రాలపై సంతకం చేశానని కూడా ఆయన అన్నారు.

గజ్వేల్ అభ్యర్థి మార్పు

తాను సభ్యుడు బి. ఎస్. టి. యు. సి. అధ్యక్షుడు అయిన శ్రీ జి. వెంకటస్వామి మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి బదులు గజ్వేలు (రిజర్వ్) అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తారు.

లోగడ గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి టికెట్లు పొందిన శ్రీ జె.వి. మాస్టర్‌రావు మహబూబ్‌నగర్ లోకసభ, సాధానికి పోటీ చేస్తారు.

నామినేషన్లు దాఖలు చేయటానికి శ్రీ మాస్టర్‌రావు నేడు మహబూబ్‌నగర్‌కు, అదే నిజాం శ్రీ వెంకటస్వామి గజ్వేల్‌కు బయల్దేరి వెళ్లారు.

మునిసిపల్ ఉపఎన్నిక

50 శాతం పైగా పోలింగ్

హైదరాబాద్, జనవరి 19

హుస్సేనీఆలం కార్పొరేషన్ నియోజక వర్గంలో నేడు పోలింగు జరిగింది.

శ్రీ అబిడ్ బుద్దూస్ మరణం వల్ల ఈ ఉపఎన్నిక అవసరమైనది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ క్వాజాబుద్దీన్ మజ్లిస్ అభ్యర్థి శ్రీ అబ్దుల్ వాహిద్, స్వతంత్ర అభ్యర్థి శ్రీ మహమ్మద్ లతీఫ్ పోటీ చేశారు.

ఓటర్లలో సగం కంటె ఎక్కువ మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు రేపు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.

సంబూద్రిపాద్‌కు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పదవి?

హైదరాబాదు, జనవరి 19

కీ. శే. పుచ్చలపల్లి సుందరయ్య మోషకరవాత అఖిల భారత కమ్యూనిస్టుపార్టీకి నాయకుడుగా మారిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ కాబోయే అఖిల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అవుతారని తెలియవస్తున్నది. ఈయన ఇంతకుముందు అజయఘోష్ మరణించిన తరువాత ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నప్పుడుకూడా సెక్రటరీ జనరల్‌గా యీ పార్టీలో పనిచేశారు. పార్టీలోని రెండు వర్గాలకు సమానమైన ప్రాధాన్యతనిచ్చేటట్లు ఇప్పుడు ఈ పదవిని భర్తీ చేయగల వ్యక్తి ఈయనే అని పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈయన ఇంతకుముందు అజయఘోష్ మరణించిన తరువాత ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నప్పుడుకూడా సెక్రటరీ జనరల్‌గా యీ పార్టీలో పనిచేశారు. పార్టీలోని రెండు వర్గాలకు సమానమైన ప్రాధాన్యతనిచ్చేటట్లు ఇప్పుడు ఈ పదవిని భర్తీ చేయగల వ్యక్తి ఈయనే అని పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. (నవజీవన్)

లావోస్ రాకుమారుల మధ్య ఒప్పందం

నెలాఖరులోగా మిశ్రమ మంత్రివర్గ స్థాపన

జెనీవా, జనవరి 19

మంత్రివర్గ వ్యవస్థ గురించి లావోసు రాకుమారుల మధ్య ఒప్పందం కుదిరినట్లు జాతీయ సంధి వాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు అన్నారు.

పిక్సీబౌ ఓమ్, ప్రిన్స్ సౌఫాన్ వాంగ్‌తో చర్చలు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సౌవన్నఫౌమా ఇలా అన్నారు. లావోసులో శాంతి స్థాపనకు ఈ ఒప్పందం ముఖ్యమైన ప్రాతిపదికగా ఉపయోగపడవని అన్నారు.

మంత్రుల మంత్రివర్గం ఏర్పాటు విషయంలో లావోసు రాజకుమారుల మధ్య ప్రతిష్టంభన ఏర్పడి ఉన్నది,

"జనవరి నెలాఖరులోగా జెనీవాకు ఒకే ప్రతిపక్ష వర్గాన్ని పంపగలమని ఆశిస్తున్నామన్నారు "సౌవన్న ఫౌమా.

దారిద్ర్యం, నిరక్షరాస్యత కులతత్వానికి మూలకారణాలు

వాటి నిర్మూలనకు కృషి చేయాలని పాటిల్ ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 19

దేశంలో ఇంకా మత, భాష, రాష్ట్ర ప్రాంతీయ విభేదాలు ఉండటానికి ప్రజల దారిద్ర్యం నిరక్షరాస్యతే మూలకారణమని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడుఇక్కడ అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమితి సంఘం ఏర్పాటు చేసిన దర్బారులో శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ ఇక 10, 15 సంవత్సరాలలో మన దేశంలో దారిద్ర్యం, నిరక్షరాస్యతను పోగొట్టగలమని ఆశాభావం తెలిపారు.

ముసిసే పరిపాలనలో అధికంగా నియోజక వర్గాలనుంచి హిందూ అభ్యర్థులు, హిందువులు అధిక సంఖ్యాకులుగల స్థానాలనుంచి ముస్లిం అభ్యర్థులు కాపన సభలకు ఎన్నుకోబడే సమయం కోసం కాస్త ఆతురతతో ఎదురు చూస్తున్నట్టు అయిన అన్నారు.

మతపార్టీలను నిషేధించడం వల్ల, మత విభేదం, సంకుచిత భావాలు నశించక పోగా, ఆ పార్టీలకు పెరినెత్తిస్తాయని, అట్టి దుష్టశక్తులు మనం ఆశించిన సంక్షేమ, లౌకిక రాజ్యస్థాపనకు, అడ్డుపడగల ఎచ్చరిక శ్రీ పాటిల్ అభిప్రాయ పడ్డారు.

యువజన సంక్షేమ సంఘ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ చర్చ ప్రారంభించారు.

ప్రస్తుత పార్లమెంటు కడపటి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 19

ప్రస్తుత పార్లమెంటు ఆఖరు సమావేశాన్ని వచ్చేనెల 12వ తేదిన రాష్ట్రపతి ప్రారంభిస్తారు. మార్చి 30వ తేదీ వరకు, ఉభయ సభల సమావేశంకోసం సాగవచ్చు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కౌన్సిల్ ఏర్పాటు

రవాణా కమిషనర్ల సభ సిఫార్సులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 19

రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయరోడ్డు భద్రతా మండలిని స్థాపించాలని రోడ్డు భద్రత గురించి ప్రజలకు బోధించాలని, వాహనాల డ్రైవర్లకు శిక్షణ పథకాలను రూపొందించాలని, ద్రవ్యవారాలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేసే మార్గాలపై పరిశోధన జరపాలని రవాణా కమిషనర్ల సభ సిఫార్సు చేసినది.

కమిషన్లు ద్వారిన సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ ముగిసినది. దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా కమిషనర్లు పాల్గొన్న ఈ సమావేశానికి కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ జి. పెంకటేశ్వర అయ్యర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ రీమ్‌సేన్ విచారి ఈ సమావేశానికి విచ్చేసి ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్ర ప్రభుత్వాలు అనేక జాగ్రత్త చర్యలు గైకొన్నప్పటికి గత సంవత్సరాలలో రోడ్డు ప్రమాదాల సంఖ్య క్రమంగా పెరిగిపోయిన, వ్రతి ఏటా ఎక్కువమంది మరణించడం జరుగుతున్నదని సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు. 1961-62 లో ఇటువంటి ప్రమాదాల సంఖ్య 21,639 కాగా 1960-61 లో 44,348 కి పెరిగినదని వెల్లడించడం జరిగినది. ఈ సంఖ్య ఇంతవిధంగా పెరగటానికి మోటారు వాహనాల సంఖ్య పెరగడంకూడా ఒక కారణం అయినప్పటికి రకరకాల వాహనాలని, ఒకే రోడ్డును ఉపయోగించడం, వేయాణ విధానాలను పాటించకపోవడం, ఓవర్‌లోడింగ్, కూడా ఈ ప్రమాదాలకు దారితీస్తున్నవి

జాతీయ రోడ్డు భద్రతా మండలులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, తదితర దేశాలలో ఇప్పటికే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తున్నాయి. మనదేశంలో అటువంటి సంస్థ స్థాపనలేకైతే వాంఛనీయమని ప్రతినిధులు భావించారు.

చర్చ అనంతరం సమావేశం అఖిల భారత స్థాయిలో అటువంటి సంస్థను స్థాపించాలని నిర్ణయించి దానివిధానాలు రూపొందించే కార్యక్రమం కేంద్ర రవాణా మంత్రిత్వశాఖకు అప్పగించినది.

రోడ్డుద్వారా బొగురవాణా

రోడ్డుద్వారా బొగురవాణాను ప్రోత్సహించటానికిగాను లైసెన్సింగ్ విధానాన్ని, ఇతర సౌకర్యాలను సడలించాలని సమావేశం సిఫార్సుచేసినది.

ప్రస్తుతం సుమారు 26 లక్షల టన్నుల బొగు రోడ్డు ద్వారా చేరవేయబడుతున్నట్టు సమావేశంలో వెల్లడైనది. భారత బొగు వ్యవహార నుండలి ఏర్పాటు చేసిన బొగు వాణా కమిటి అందించిన వివరాలు తెలియు (మిగతా 8 వ పేజీలో)

గోవా చర్యపై అమెరికా వైఖరి

సుముఖంగా మాట్లాడుతున్నట్టు పరిశీలకుల గమనిక

న్యూయార్క్, జనవరి 19

గోవాపై సైనిక చర్యపట్ల భారత దేశంపై అమెరికా కెనడాలకు లోగడ ఏర్పడిన అభిప్రాయం ఇప్పుడు సుముఖంగా మారుతున్నట్లు ఇక్కడి రాజకీయ పరిశీలకులు గమనించారు.

శాంతియుత చర్చలకు అవకాశం కాని పక్షంలో హింసాపద్ధతి అనివార్యమని లోగడ జాన్ హాన్సర్ డల్లెస్ ప్రకటనలను పేర్కొంటూ వార్తల్ రిపోర్ట్ ప్రానిన వ్యాసంలో అమెరికా వైఖరిలో మార్పు ప్రారంభమైంది.

దాదాపు ఇవే అభిప్రాయాన్ని శ్రీమతి రూత్ వెలు కూడా ప్రకటించింది.

గోవాపై భారతదేశ వైఖరిని వివరిస్తూ ఇండియన్ హైకమిషన్ తరపున శ్రీ రాజేంద్ర గుప్తా ప్రానిన వ్యాసాన్ని ప్రకటిస్తామని 34 కెనడా పత్రికలు వార్తా సంస్థలు చేశాయి. "పెరిగుతూ ప్రోబోలో పత్రికావంపాదకుని అభ్యర్థన పురస్కరించుకొని నేను దానిని ప్రాశానని శ్రీ గుప్తా అన్నారు.

ఉథాంట్‌తో కెన్నెడీ చర్చలు

న్యూయార్క్, జనవరి 18

ఉథాంట్ ఐక్యరాజ్యసమితి కార్యదర్శిగా గత సవంబరులో పదవీ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి నేడు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఆయనతో చర్చలు జరిపారు. కెన్నెడీ, ఉథాంట్ ఇద్దరికి నమితిలో అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ వాల్డార్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో ఆతిథ్యమిచ్చారు. ఈ విందు సందర్భంగా కెన్నెడీ ఉథాంట్ ప్రధాన సమస్యలపై చర్చలు జరుపుతున్నారు.

డొమినికన్ రిపబ్లిక్ నూతనాధ్యక్షుడు

రెండవ తిరుగుబాటు అనంతరం బాయిన్లీ పదవీ స్వీకారం

సాంటోడామింగ్, జనవరి 19

రెండు రోజుల క్రితం హింసా చర్యల అనంతరం పదవినుంచి వైట్ కాన్సిలీకు సమర్పించిన రెండవ తిరుగుబాటుల అనంతరం డొమినికన్ రిపబ్లిక్ నూతన అధ్యక్షుడుగా నేడు ఉపాధ్యాయుడు న్యాయవాది అయిన పెడ్రో రాఫేల్ బొనెమెల్లీ ప్రమాణ స్వీకారం చేశారు.

రెండవ తిరుగుబాటుకు కారకులైన సైనికాధికారులు అధికారులు గా ఉన్న సైనిక స్థావరంలో ఖైదీలుగా ఉన్న వైట్ కౌన్సిల్ సభ్యులను విడుదలకు తాము నేషనల్ ప్యాలెస్‌కు తీసుకొని వెళ్లగా అక్కడ వారు ప్రమాణ స్వీకారం చేశారు.

(తొలి పుటలో వార్తల పేజీలో)

ప్రమాణ స్వీకారానికి గోవా అటార్నీ జనరల్ సిద్ధత

పాంజిమ్ జనవరి 18

గోవా హైకోర్టు జడ్జి ఆలర్ జయోవా అటార్నీ జనరల్‌గా నేడు శ్రద్ధాలో 5 భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి తీర్పుల ఎదుట తమ ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారం చేయటానికి నిర్ణయించుకొన్నట్టు వర్తమాన వర్గాలవారికి నేడు తెలియజేశారు

ప్రత్యక్ష చర్యలకు ఎస్.జి.ఓ.ల సన్నాహం

సారథ్య సంఘం ఏర్పాటు: కనీస కోర్కెలను అంగీకరించాలని పునరభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 19

ప్రభుత్వం ఈ నెల 28లోగా ఉద్యోగుల కనీస కోర్కెలను అంగీకరించని పక్షంలో, ముందు గైకొనదగు చర్యలను నిర్ణయించటానికై ముగురునభ్యులతో సారథ్యసంఘాన్ని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కార్యవర్గం నిన్నటి రాత్రి జరిపిన సుదీర్ఘ సమావేశంలో తీర్మానించింది

రెండేడుపెగా ఒకే పదవిలో వుండే వారందరికి ఐదురూపాయలకు తక్కువ కాకుండా ఒక అడ్వాన్సు ఇంక్రిమెంటు యివ్వాలని, జాలూకా కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో సహా అన్ని ప్రదేశాలకు కాంపెన్ సిటీ అలవెన్సు వర్తింపజేయాలని 1958, 61 నవంబర్ వేతనాల స్కేళ్ళ సవరణ వనుసరించి ఉద్యోగులకు కలిగిన కష్టనష్టాలను పరిహరించేందుకై ఒక కమిటిని నియమించాలనేవి తదు కనీస కోర్కెలుగా కార్యవర్గం పేర్కొన్నది.

ఉద్యోగ వర్గాలలో అసంతృప్తి అవధి లేకుండా పోతున్నదని ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ చూపి ఈ నెల 27 వ తేదీన జరగనుండే మంత్రి వర్గ సమావేశంలో అయినా వారి కోర్కెలను అంగీకరించాలని కోరినట్లు తీర్మానంలో తెలియజేశారు. రానున్న ఎన్నికల సందర్భంగా పని త్వాన్ని ఇప్పుడు ఇరకాటంలో పెట్టదం తమ ఆదియేతం కాదని, ఈ సమస్యను తొలుంటే సాధ కొన్నిరోజుల ద్వారా పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించాలని కూడా ఆందు విపరించారు.

మంత్రి వర్గం ఈనెల 27 న సమావేశమైనప్పుడు తమ కోర్కెలు అంగీకరింపబడుతాయన్న ఆశయంతో 28 వరకు వేచి వుండవలసిందిగా ఉద్యోగులకు సలహా యిచ్చినట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

వేతనాల సవరణల మూలంగా ఉత్పన్నమైన సమస్యల విచారణకు ప్రభుత్వం పర్యటోద్యోగుల ప్రమేయంతో నిర్ణయించాలి అని అభిప్రాయపడింది కార్యవర్గం భావించింది

ఎలెక్షన్ డ్యూటీలో పాల్గొన్న ఉద్యోగులకు తగిన పారితోషికం చెల్లించాలని కార్యవర్గం తీర్మానంలో కోరింది.

కమ్యూనిస్టు నాయకుడు అజయఘోష్ మరణానికి సంతాప ప్రకటిస్తూ ఒక తీర్మానం అంగీకరించారు.

కడపటిత్తెం సంతాపం తెలంగాణ ఉపాధ్యాయులకు కూడా వర్తింప జేయాలన్న ప్రతిపాదన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించేందుకు సంతృప్తి ప్రకటించారు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

శాంతియుతంగా ఇరియన్ సమస్య పరిష్కారం

ఇప్పటికి అవకాశాలు కలవని ఇండోనేషియన్ సేనాని వివరణ

జకార్తా, జనవరి 19

పశ్చిమ ఇరియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావటానికి ఇంకా అవకాశాలు కలవని, పశ్చిమ ఇరియన్ చర్య తీసుకోవటానికి నియమించిన పిల్బాదిని అధ్యక్షుడు మేజరు జనరల్ అహమద్ యాని చేశాక్కడ అన్నారు.

అధ్యక్షుడు కర్ణో "పెరెగ్రా" అనే సంస్థలో ఇరియన్ ప్రశ్న తీసుకోవటానికి నియమించిన పిల్బాని సమావేశంలో అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

హామర్ షెల్డ్ విమానంపై మరో విమానం ఎగిరినట్టు వెల్లడి

రొడీషియా విచారణ కమిషన్ ముందు ఆఫ్రికన్ అధికారి సాక్ష్యం

ఎన్‌దోలా, జనవరి 19

డాగ్ హామర్‌షెల్డ్ విమానం కూలిపోయిన రోజు రాత్రి ఆకాశంలో రెండు విమానాలను చూచినట్టు ఒక ఆఫ్రికన్ అధికారి నేడుచెప్పారు.

వాటిలో ఒక విమానం ప్రయాణికుల ఉమానంవలె కనిపించినది. దానికి లైట్లు విన్నాయని, రెండవది చిన్న విమానమని అక్కడికి లైట్లు లేవని అది మొదట విమానం పైన ఎగురుతూ ఉన్నదని ఆయన అన్నారు.

నిన్న విమానంలో నుంచి టార్చి లైటు కాంతివంటిది వచ్చి పెద్ద విమానం పైన పడుతూ ఉండినదని, ఆ లైటు ఆగుతూ మళ్లీ వెలుగుతూ రెండు మూడుసార్లు అలా అయిందని ఆయన అన్నారు. ఆ తర్వాత చిన్న విమానం తన కాన్వాయంగా వెళ్ళిపోయినది. పెద్దవిమానం వాయవ్యదిశగా ముందుకు సాగినది అని ఆయన అన్నారు.

హామర్‌షెల్డ్ మరణకారణాలను విచారిస్తున్న రొడీషియా ఫెడరల్ విచారణ సంఘం ముందు వాజ్మూలమిస్తూ ఆర్. జి. వంకాసా అనే ఆ అధికారి పైవిధంగా అన్నారు.

ఆయన ముందు ఒక సంస్థ కూడా ఆరోజురాత్రి ఆకాశంలో తాము మెరుపులు చూచినట్టు తెలిపినది.

సరిహద్దుపై సేనలు మోహరించినట్టు పాకిస్తాన్ ఆరోపణ

కరాచీ, జనవరి 19

పాకిస్తాన్ సరిహద్దుపై ఇండియా "దెబ్బపెట్టు" దూరంలో భారీ యెత్తున సైన్యాలను మోహరించినదని పాకిస్తాన్ నేడుమరోసారి ఆరోపించినది.

గత మంగళవారంనాడు స్థానిక పత్రికలు రేడియో ఇటువంటి ఆరోపణలే చేసినవి. ఆ ఆరోపణలే విదేశంగా కూడా ప్రతినిధి ఒకరు నేడు మళ్ళీ చేశారు.

ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ఆయుధాలు తోడు మరో దళాన్ని పంపించటంలో ఆందోళనకారక పరిస్థితి ఏర్పడినవని ఆ ప్రతినిధి అన్నారు.

ఆజాద్ కాశ్మీర్ నుంచి పాకిస్తాన్‌ను గెంటివేయటానికి బలప్రయోగం చేయగలమని పాక్ నాయకులు ప్రకటించి ఉన్నందున ఈ చర్యలు తమకు చాలా ఆందోళన కలిగిస్తాయని ఆయన అన్నారు.

భారత సైన్యంలో నూటికి 85 వంతులు భారత సరిహద్దులలో నూటికి 44 వంతుల మీద మాత్రమే ఉన్న పాక్ సరిహద్దు పై మోహరించి ఉన్నాయని ఆయన అన్నారు.

"ఎంత చిన్న దేశమైనా" పెద్ద దైన లేక పొరుగు దేశం దురాక్రమణ జరిపినప్పుడు, దురాక్రమణ చర్యలకు కూడా ఇటువంటి తీవ్ర పరిస్థితి ఏర్పడ్డప్పుడు వాక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసుకొనే అధికారం దానికి ఉంటుంది. అని ఆయన అన్నారు.

ఇండియా సరిహద్దుపై సేనలు మోహరిస్తున్నదని ఆరోపించి ఆ కారణంతో కాశ్మీర్ సమస్యపై వుపః పరిశీలన జరపాలని పాకిస్తాన్ ప్రతినిధి మండలిని కోరినన్న విషయం గమనార్హమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు

ఇప్పుడు మళ్ళీ ఆ ఆరోపణను అల్లి దేయటానికి కారణం తన అభ్యర్థనను అంగీకరించేటట్టు భద్రతా మండలిపై ఒత్తిడి వేయటానికేనని వారు భావిస్తున్నారు

మీనన్ వ్యతిరేక సంఘటన స్థాపన

బొంబాయి జనవరి 19

"మీనన్ వ్యతిరేక యువజనసంఘటన" అనే పేరుతో ఒక సంస్థను ఏర్పరచివట్టి శ్రీ కృష్ణమీనన్‌కు కాంగ్రెస్ టిక్కెట్టు ఇచ్చినందుకు నిరసనగా యువజన కాంగ్రెస్ వక్తృత్వానికి రాజీనామా ఇచ్చిన శ్రీ రామ్మూర్తి నేడు ప్రకటించారు.

న్యూఢిల్లీ జనవరి 19

కలకత్తాలో దొంగ కొత్యాలయాన్ని స్థాపించటానికి ఆరోపైనా ఎర్పడయినవిట్టు నేడిక్కడ ప్రకటించారు

అంగోలాపై జనరల్ అసెంబ్లీ చర్చ

సమితి జోక్యానికి అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి సమర్థన

న్యూయార్క్, జనవరి 19

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్నటి దినం అంగోలాపై చర్చను తిరిగి ప్రారంభించింది.

జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టే నిమిత్తంఅంగోలాసమస్యపైఒకతీర్మానాన్ని రూపొందించడం కోసం ఆఫ్రో ఆసియన్ వర్గానికి చెందిన ప్రతినిధులు నిన్నటిదినం సమావేశమైనారు.

జనరల్ అసెంబ్లీ అంగోలాపై తిరిగి చర్చను ప్రారంభించినప్పుడు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి సమర్ అహమద్ మాట్లాడుతూ, అంగోలా సమస్యలో సమితి జోక్యం వ్యవస్థిధాలా సమర్థనీయమైనదేనని, అక్కడ పోర్చుగీసు జరుపుతున్న దురాగతాలు సహించరానివని అన్నారు.

డాక్టర్ ఆవూ హత్యకు సంబంధించి ముగ్గురి అరెస్టు

మోస్కోడాగ్ జనవరి 19

వాగా తాత్కాలిక కాసన సుంచి ప్రధాన అధ్యక్షుడు డాక్టర్ ఇన్‌కాంగిలా ఆవూ హత్యకు సంబంధించి ఒక విద్యార్థితో సహా ముగ్గురు సీమాతెగవారిని యువకులను అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది. అరెస్టు యిన వారిని ప్రశ్నలడుగుతున్నట్టు తెలుస్తున్నది.

గాంధీ వర్ధంతి నాటి నుంచి తిరిగి ఉద్యమం

కోటగిరిలో సాధుబ్రహ్మణ్యం ప్రకటన

హైదరాబాదు, జనవరి 19

తెలంగాణలో కూడ మద్యపాన నిషేధాన్ని అమలు జరిపాలని సాధు బ్రహ్మణ్యం ఈ నెల 30 వ తేదీనుంచి కోటగిరిలో ఉద్యమం వుసః ప్రారంభిస్తారు.

మద్యపాన నిషేధాన్ని తెలంగాణకు కూడా విస్తరింపజేసే విషయంపై ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఆయన ఇటీవల విరశన దీక్షను విరమించారు.

కల్లు దుకాణాలను మూసి వేయటానికి యజమానులు అంగీకరించినా చాటీ తిరిగి వేలం వేయటం జరిగిందని సర్వోదయ మండలి ప్రకటన కర్త ఒకరు విమర్శించారు. ఈ చర్యకు నిరసనగా సాధుజీ ఈ నెల 30 వ తేదీ కల్లు దుకాణాల ముందు పికెటింగ్ జరుపుతారు

ఈ నెల 25 వ తేదీ జరగనున్న మద్యపాన నిషేధ కార్యకర్తల శిక్షణ శిబిరాన్ని శ్రీ ప్రధాన్జీ ప్రారంభిస్తారు.

పంచాంగం

శనివారం

20—1—1962

శ్రీవసు నామ సంవత్సర పుష్యబహుళ పౌర్ణమి రాత్రి 11 46 వరకు పునర్వసు సాయంత్రం 4 45 వరకూ వర్జ్యం రాత్రి 1 33 మొదలు 3 19 వరకూ

వ్యాపారస్తులకు:- మెరి బంగారాలు తేజి, వస్త్ర నూలు తేజి నూనె దినుసులు తేజి, పిల్ల, చింతపండు తేజి, ధాన్యాలు అసమాన చురుకుగా ఉండును.

రైతులకు:- కోతలకు చెలు నాటుటకు ఇతర దైవదిక పనులు చూచు కొనుటకు మంచిది.

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు, అధికారులతో వ్యవహరించుటకు, డబ్బు లావాదేవీలకు స్థిరాస్తి వరిష్కారాలకు, శాంతి పాటు పడుటకు మంచిదికాదు. విద్యా వ్యాసంగాలకు, మంచిది. వస్త్రధరణ విషయములు కలుగవచ్చు.

అదృష్ట సంఖ్యలు:- 8.3.2

ఆంధ్ర భూమి

శనివారం జనవరి 20, 1962

రవాణా సౌకర్యాల అభివృద్ధి

అఖిలభారత స్థాయిలో సభలకూ, సమావేశాలకూ హైదరాబాదు నగరం యీ మధ్య ఇతోధికంగా ఆత్యధికమిస్తున్నందుకు రాజధాని ప్రజలు, ప్రభుత్వం, గర్వపడితే ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. అలాంటి సమావేశాలను మొన్న మొన్నటి వరకూ బెంగుళూరు, సిమ్లా, ఊటకమండలం, శ్రీనగర్—వంటి మందర నగరాలు ఆకర్షించేవి. కాస్త సాకుదొరికితే చాలు అఖిల భారతస్థాయిలో సమావేశాలు ఏర్పాటుచేయడం మన ప్రభుత్వాలకు వరదా. అవి ఎంతవరకూ నిజంగా ఉపయోగకరం అనే సందేహం ఎవరికీ రాకూడదు. అవి జరగడం ఎలాగూ తప్పదు కనుక, అడపాతడపా నగరంలో జరిగితే మనకూ కొంత సంతృప్తి.

నిన్నమొన్న నగరంలో ఏర్పాటయిన అఖిలభారత రవాణా కమీషనర్ల, కంట్రోలర్ల సమావేశం ఆ వరంపరలో తాజాది. పెద్దలెందరో వచ్చారు, మరికొందరు పెద్దలు సందేశాలు పంపారు. దేశంలో రవాణా అభివృద్ధి గురించి నిశితమైన ఆలోచనలు జరిగాయి. ముఖ్యంగా యిది రోడ్డు రవాణాకు సంబంధించిన సమావేశం మాత్రమే.

ప్రారంభోపన్యాసంలో గవర్నరు సచార్ సూక్ష్మీకరించినట్లు అసలు సమస్య ఒక్కటే: చౌకగా, త్వరగా సుఖంగా, సామాన్యుడికి ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోఉండడం అంత ప్రాముఖ్యమూ కలది సరుకుల రవాణా సమస్య ఈరెండు సమస్యలనూ విశదీకరించడంలో అనివార్యంగా అలవాటు ప్రకారం పెద్దల ఉపన్యాసాలలో సోషలిస్టు సమాజం. సామాను డి సంక్షేమం కోసం ప్రణాళికలూ—యీ సినాదాలన్నీ వచ్చాయి.

అది సోషలిస్టుసమాజమైనా, కమ్యూనిస్టు సమాజమైనా. కాపిటలిస్టు సమాజమైనా దానికీ రవాణా సౌకర్యాల అభివృద్ధికీ ప్రత్యక్ష సంబంధం లేదు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రజల జీవన వ్యయ ప్రమాణం హెచ్చు స్థాయిలో ఉంటే, వెనువెంటనే రవాణా సౌకర్యాలూ సమృద్ధిగా ఉంటాయి. చవుక, ప్రియం అనేవికూడా సోషలిజమ్ మీద ఆధారపడి ఉండవు కాపిటలిస్టు దేశాలలో రవాణా సౌకర్యాలు ప్రయివేటు కంపెనీల యాజమాన్యంలో ఉంటే, సోషలిస్టు దేశాలలో ప్రభుత్వ పరంగా ఉంటాయి అక్కడి జీవన ప్రమాణాన్నిబట్టి చూస్తే అమెరికాలో, బ్రిటన్‌లో రవాణా సౌకర్యాలు చవుక, ఎంతో అభివృద్ధి చెందాయి రిష్యా చైనాలలో అతి ప్రియం దీనికేం చెప్పడం?

ఇండియాలో రవాణా సౌకర్యాలు చాలా వెనుకబడి ఉన్నాయనేది అందరూ ఒప్పుకుంటారు ఎందుకు వెనుకబడి ఉన్నాయంటే విభిన్నమైన రకరకాల సంజాయిషీలు చెపుతారు. గవర్నరు సచార్ గారు మన రోడ్డు రవాణా స్థితిని వర్ణిస్తూ మనకంటె మలయా బర్మా, సిలోన్, ఇరాన్ దేశాలు ఎంతో మెరుగన్నారు. రోడ్డు మైలేజీ మోటారు వాహనాలూ వాటి అంకెల్ని బేరీజు వేసిచూపారు.

అయితే మన వెనుకబడిన తనానికి సచార్‌గారు చెప్పిన కారణం మాత్రం మ్రింగుడు పడరానిది బ్రిటిషువారి హయాంలో మన రైల్వేలన్నీ తెల్లదొరల ప్రయివేటు ఆస్తిగా ఉండడంవల్ల. పోటీలేకుండా చేయడానికి కావాలని వాళ్ళు రోడ్డు రవాణా అభివృద్ధిని ఆణచి పెట్టారన్నారు.

అంతవరకూ నిజమే కాని రెండు సందేహాలు. వారు ఉదహరించిన దేశాలలో ఒక్క ఇరాన్ మినహాయిస్తే తక్కిన మూడు దేశాలూ మనలాగే మొన్న మొన్నటివరకూ బ్రిటిష్ వారి వలస రాజ్యాలు. అక్కడెలా అభివృద్ధి చెందాయి? పోనీ — కనీసం స్వాతంత్ర్యం తరువాత యీ పద్నాలుగు సంవత్సరాలలోనూ మనం ఎంత ప్రగతినిసాధించాము? (ఇంకొక్క విషయం యిప్పుడే కాదు. రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వంనుండీ మలయా బర్మా సిలోన్. దేశాల జీవన ప్రమాణం మనకంటె చాలా ఎక్కువ)

మొత్తం భారతదేశం సంగతటుంచి పొరుగు రాష్ట్రం మద్రాస్‌తో పోలిస్తే, రోడ్డు రవాణాలో వాళ్ళు సాధించిన అభివృద్ధిలో ఏడోవంతు నేటికీ ఆంధ్రప్రదేశ్ సాధించలేదు విజయవాడ-మద్రాసు ట్రంకు రోడ్డుమీద మోటారు ప్రయాణం మహా బాధకరం, మద్రాసునుండి కన్యాకుమారి వరకూ మద్రాసునుండి బెంగుళూరుల మధ్యఉన్న రోడ్లుఅత్యద్భుతంగా అభివృద్ధి చెందాయి

మొదటినుండీ ఆంధ్రరాష్ట్రంలో ప్రజలుగాని రాజకీయ నాయకులుగాని, ప్రభుత్వాలుగానీ యీ షణ్మాత్రం శ్రద్ధ ఆసక్తి చూపలేదు. ఉన్న రోడ్డు మైలేజీ తక్కువ. అదీ అధ్వాన్నస్థితిలో ఉంటాయి జిల్లా బోర్డు రోడు (యిపుడు పరిషత్) మునిసిపల్ రోడ్లు ట్రంకు రోడ్లు అన్ని శిథిలావస్థలోనే ఉంటాయి

బస్సురూట్ల పర్మిట్లు యివ్వడంలో రాజకీయ అవినీతి రోడ్లు నిర్మాణపు కంట్రాక్టు పద్ధతులలో అవినీతి. వాటి దుష్ఫలితాలు అనుభవించేది సామాన్య ప్రజలు ఇప్పుడు బస్సురూట్లు జాతీయం అయి ప్రయాణం ఖరీదు యింకా పెరిగిపోయింది.

ప్రణాళిక పథకాల అంకెల వివరాలుటుంచి రాష్ట్రంలో రోడ్డు రవాణా సౌకర్యాలు బాగుపడి అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వ దృక్పథంలో మార్పు రావాలి రాజకీయావసరాలతో సమస్యను రంగరించకుండా నిర్మాణాత్మక దృష్టితో పథకాలను అమలుజరిపితే మరొక పదేళ్ళకయినా. మన దార్లను సాధించిన ప్రగతి స్థాయిని అందుకోగలము.

లలితకళా ప్రదర్శన

న్యూఢిల్లీ జనవరి 19

లలితకళాసమితి ఆధ్వర్యమున "రవీంద్ర భవన్"లో ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న లలితకళా ప్రదర్శన ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభిస్తారు.

రాష్ట్రంలో ఎన్నికల సంరంభం

(0)

వివిధ పక్షాల అభ్యర్థులు నామినేషన్ల దాఖలు

హైదరాబాదు, జనవరి 19

ఎన్నికలు సమీపిస్తున్న కొలదీ రాష్ట్రంలో ఎన్నికల సంరంభం నానాటికి ముమ్మరంగా కొనసాగుతున్నది వివిధ నియోజక వర్గాలలో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేస్తూ ఎన్నికల ప్రచారాలకు సిద్ధమవుతున్నారు

విజయవాడ ఉత్తర నియోజక వర్గంలో ఆంధ్రప్రజా స్థానికి ప్రజల కానున పక్ష పక్షాలు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ట్రస్ కాంగ్రెసు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. విజయవాడ దక్షిణ నియోజక వర్గంలో ప్రజాపార్టీ అభ్యర్థిగా శ్రీ ప్రకాశ్ దండ్ర శతపతి నామినేషన్ దాఖలు చేశారు ఆనవంగుల అభ్యర్థి గుమ్మడి రామారావు కూడా నామినేషన్ దాఖలు చేశారు.

ఇకపోతే ఈ దిగువ వారు కూడా వివిధ అసెంబ్లీ స్థానాలకు నామినేషను దాఖలు చేశారు.

కృష్ణాజిల్లా

మైలవరం: శ్రీ వెల్లంకి వెంకటేశ్వర్లు (కమ్యూ). శ్రీ పెదర్ల వెంకటేశ్వరరావు (కాం); నందిగామ: శ్రీ పిలలి మల్లి వెంకటేశ్వర్లు (కమ్యూ). శ్రీ కనపర్తి చిన తోగయ్య (స్వతంత్ర); గన్నవరం: శ్రీ వల్లభ ఎర్లి సుందరయ్య (కమ్యూ). ఉయ్యూరు: శ్రీ గోపాలరావు (కమ్యూ.); నగ్యూ పేట: శ్రీ బి. రామం (స్వతంత్ర). శ్రీ వి కోటేశ్వర రావు (కమ్యూ)

గుంటూరు జిల్లా

ఒంగోలు: డాక్టరు వి. వి. యల్. నారాయణ (స్వతంత్ర); శ్రీ బెల్లం పరి వెంకటేశ్వర్లు (జనసంఘం); అద్దంకి: శ్రీ బాజన అప్పారావు (కాం); పరుచూరు: పరుచూరి పిడుదు: శ్రీ శివానందదయ్య (కమ్యూ);

తూర్పు గోదావరి జిల్లా

రాజమండ్రి: బెల్లా నాగరాజు జనసంఘం): అనపర్తి: శ్రీ వి పనపర్తి నాయుడు (కమ్యూ): శ్రీ పడాల కమలారెడ్డి స్వతంత్ర). బుచ్చంగుపూడి - రిజర్వుడు: శ్రీ బత్తిన సుబ్బారావు (కాం). శ్రీ బి వి సన్న (జనసంఘం), శ్రీ యిళ్ళ బాబూరావు (స్వతంత్ర)

అదనపు శ్రీ కె. వి. తిమ్మా రెడ్డి (కాం). శ్రీ హెచ్. వీరారామి రెడ్డి (స్వతంత్ర). శ్రీ జి. రజబ్ సాహెబ్ స్వ) శ్రీ డి. కె. సోమనాథ (స్వ) ఆలూరు: శ్రీ లక్ష్మీకాంతరెడ్డి (కాం). గాది లింగయ్యశాస్త్రి (స్వతంత్ర) కోటగిరి. శ్రీ సి. ఓ. సత్యనారాయణరాజు (కాం);

శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం: శ్రీ ఓగిరి సత్యనారాయణ (స్వతంత్ర పార్టీ). శ్రీ అంధవరపు బసవయ్య (కాం). శ్రీ పడగాడ సూర్యనారాయణ (స్వ). శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గం శ్రీమతి అప్పన్న మ్మ (స్వ). శ్రీ కర్ణ గడతల సుబ్బారావు (స్వ). శ్రీ బి రాజగోపాలరావు కాం. శ్రీ ఎస్. శ్రీనివాస రెడ్డి (స్వతంత్రపార్టీ).

విజయవాడలో ఒక యువకుని ఆత్మహత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జనవరి 19

ఆత్మహత్య చేసుకోటానికి ప్రయత్నించాడని అనుమానంతో ఒక హోటల్ యజమానిచే నిన్న పోలీసులకి చేర్పబడిన పెనమలూరు గ్రామ వాస్తవ్యుడు మిక్కిలినేని వెంకటేశ్వరరావు అను నొక యువకుడు గత రాత్రి మరణించాడు.

ఈ వార్త తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటి ఆ హోటల్ కువెళ్ళి ఆ యువకుడు ఉన్న గదిని పరిశీలించగా ఒక పేపరు ఎదార్థము ఆతని తండ్రికి వ్రాసిన రెండు ఉత్తరములు దొరికాయి. పోలీసులు ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నారు.

పెంటపాడు నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

శ్రీఅల్లూరిచే ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం జనవరి 19

పెంటపాడు నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అక్కడి నుండి పోటీ చేస్తున్నట్టి తమ పార్టీ అభ్యర్థి శ్రీ మూర్తిరాజును గెలిపించ వలసిని అక్కడి ప్రజలకు వివరించారు.

ప్రారంభోత్సవానికి ముందు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

కానసమండలి సభ్యుడు శ్రీ తమ్మిలపల్లి వీరభద్రరావు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

వివిధ నియోజక పార్లమెంటు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను సభ్యులను శ్రీ మూర్తిరాజు పరిచయం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ మూర్తిరాజును గెలిపించ వలసిందిగా కోరుతూ శ్రీయుతులు డి. బలరామ మూర్తి, అల్లూరి దానినిధి, మలుపూడి హనుమంతరావు, ఎస్. బి. ఎస్. ఆర్. ఆర్. ఆర

ప్రజాస్వామ్యానికి ఆశాజ్యోతి డెన్మార్క్

(o)

డేనిష్ ప్రధాని విందులో నెహ్రూ జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 19

స్కాండినేవియన్ దేశాలు ఆదర్శ ప్రజాస్వామ్య లక్ష్యాన్ని సాధించి బహురంగాలలో ప్రముఖ విజయాలను సాధించినవని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ప్రశంసించారు

నిన్నరాత్రి రాష్ట్రపతి భవనంలో డెనిష్ ప్రధాని శ్రీ వి గోహాంప్‌మన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ భారత ప్రధాని పై విధంగా ప్రశంసించారు.

పాలనా ప్రజా స్వామ్యం విషయంలో ఇండియా, స్కాండినేవియన్ దేశాలను ఆదర్శంగా భావిస్తుందని చెప్పవచ్చునని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

సమిత సమాజ నిర్మాణ దిశలో ఒక దేశం ఉన్నత, నాగరికతా స్థాయిని సాధించగలదని అనడానికి డెన్మార్క్ ప్రత్యక్ష నిదర్శనమని ఆయన అన్నారు.

డెన్మార్క్ ప్రధాని శ్రీ నెహ్రూ పర్యటనకు గౌరవానికి సమాదానమిస్తూ, స్వాతంత్ర్య సమ సాధనానంతరం ఇండియా చేస్తున్న నిర్మాణాత్మక కృషిని డెన్మార్క్ అత్యంత శ్రద్ధతో పరిశీలిస్తూ ఉన్నదని చెప్పారు. ఇండియా అనేక రంగాలలో సాధించిన అభివృద్ధిని ఆయన ప్రశంసించారు. ఇక ముందు కూడా ఇండియా విజయవంతంగా పురోగమించ గలదన్న ఆశ భావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

విజయవాడ పట్టణ వాణిజ్య పారిశ్రామిక మండలి ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

విజయవాడ, జనవరి 19

మొన్న పొయంకాలం ఇక్కడ జరిగిన వాణిజ్యపరిశ్రమల మండలి వార్షసత్య సమావేశంలో 1961-62 సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఇప్పు వెంకటేశ్వర్లు అధ్యక్షులు; వచ్చిపులను వెంకట సుబ్బారావు చెరుకూరి అంజయ్య ఉపాధ్యక్షులు; యస్. అంజనేయులు ప్రధాన కార్యదర్శి; వై. రామబ్రహ్మం సహాయ కార్యదర్శి; మాజెట్టి రామమోహనరావు కోశాధికారిగా ఎన్నికైనారు.

భారతకమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి అజయఘోష్ మృతికి తమ గాఢసంతాపాన్ని తెలుపుతు ఒక తీర్మానం చేశారు.

ప్రస్తుత పట్టణాలు తమ సమస్యలను గురించి తగు సూచనలను చేసేందుకు అవకాశం కల్పించటానికై శాసనసభ, రాజ్యసభ మున్సిపల్ వియోజకవర్గములలో కొన్ని స్థానాలను వర్తకులకు ప్రత్యేకంగా కేటాయించాలని ప్రభుత్వానికి సూచించే ఒక తీర్మానాన్ని కూడా సభ ఆమోదించింది.

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలపైన వర్తకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చర్చించేందుకై, వాణిజ్య పారిశ్రామిక మండలి సభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వోద్యోగులతో కూడిన ఒక ఉన్నత సాయి సంఘాన్ని ఏర్పరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

అమ్మకం పన్ను చట్టం

ఒంగోలు కిరాణా వర్తకులతో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

ఒంగోలు, జనవరి 19

ఒంగోలు కిరాణా వర్తకులతో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ సేల్సుటాక్సు చట్టమును పూర్తిగా సంస్కరించుటకు, సేల్సుటాక్సు సలహా సంఘమును వెంటనే వేయగలదని డిప్యూటీ కమిషనరు వర్మిషన్ లేదని సేల్సుటాక్సు అసిస్టెంటు కమిషనరు పెనుమాటి లెజ్జలను తిరుగాలేద రాదని ఉత్తరవులు మంజూరు అయినవియు, రైస్ మిల్లర్లకు యిచ్చిన నడుపాయం వల్ల ప్రభుత్వమునకు రూ. 18 లక్షలు నష్టమువచ్చినదనియు, సేల్సుటాక్సు అధికారులకు గల 300 రెట్ల వన్ను విధించే అధికారం తగ్గించుటకు ప్రభుత్వము ఆలోచించుచున్నదనియు, యీ సేల్సుటాక్సు సృష్టికర్త యగు రాజాజీ ముందుకు వచ్చి ఈ సేల్సుటాక్సును వ్యతిరేకించడము కోదనియు అని చెప్పారు.

కాంగ్రెసు మాజీ నాయకుల కలుషిత వాదనకు మోసపోకండి

శ్రీమతి ఇందిరాగాంధీసూచన

రాంచీ, జనవరి 18

ఎన్నికల ప్రచార సందర్భంలో మహారాష్ట్రలో వర్యటిస్తున్న అఖిలభారత కాంగ్రెసు మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పార్లమెంటు విధానసభలకు వియోజన వోటింగ్, లాటరీ పద్ధతి ప్రజాస్వామిక సూత్రములు కావని ప్రభుత్వం అనుట జరిగిందని విమర్శించారు.

స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత చాలా మంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు మార్గాన్వేషణను వదిలి పెట్టినందుకు విరక్తిని వ్యక్తపరచినట్లు పై దూషణతో కూడిన, కలుషిత విధానలే, నాయకులపైన విచారణకు మోసపోద్దని ఆమె పోటర్లను హెచ్చరించారు.

ఎగ్జిబిషన్ పద్ద స్కూటర్ దొంగతనం

అపరాధిని పట్టుకొనుటానికి పోలీసుల గాలింపు

హైదరాబాద్, జనవరి 19

నిన్న సాయంకాలం ఎగ్జిబిషన్ పద్ద నుండి లాంబ్రెట్టా స్కూటర్ (మోటార్ సైకిల్) ను దొంగిలించిన వ్యక్తిని పట్టుకొనే దుకు నగర పోలీసులు గాలిస్తున్నారు.

విమాయత్ నగర్‌లో అవ్యక్తి ఒక కుర్రవాడికి మోటార్ సైకిలును రీకొట్టి నట్టు చెబుతున్నారు. దానిని పోలీసులు అవ్యక్తిని పట్టుకొని అతనితో పాటు ఉస్మానియా ఆస్పత్రికి వెళ్ళేందుకు ఆటోలో ఎక్కించి వంపారు.

కొంతదూరం పోయాక ఆటోకి పెట్రోలు అయిపోగా పెట్రోలు తెస్తానన్న మిషతో అవ్యక్తి దగ్గరవారిదోయాడు ఏమాయత్ నగర్‌లో అవ్యక్తిని చూసిన వారు అతనిని గుర్తుపట్టగలరని, పోలీసులు అంటున్నారు దొంగిలించబడిన మోటార్ సైకిలు జీడిమెట్లా కార్పొరేషన్‌లో పనిచేస్తున్న వానాంతి అనే ఆయనకి చెందినదని పోలీసులకు తెలియ వచ్చింది

సెంట్ మేరీ హైస్కూలు వార్షిక క్రీడోత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 19

సికిందరాబాద్‌లోని సెంట్ మేరీ హయ్యర్ సెకండరీ పాఠశాలవార్షిక క్రీడోత్సవాలు గురువారం ఇక్కడి జరిగాయి.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రం ఉత్సవాలకు అధ్యక్షత వహించి క్రీడలద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకో వలసిందిగా విద్యార్థులకు ఉద్బోధించారు.

పాఠశాల పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు సుమారు రెండువేలమంది అతిథులు సుమారు మొత్తంమంది హైదరాబాద్, ఆస్ట్రేలియన్ సూర్యగోపు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు.

పాఠశాల రికార్డు రికార్డు పాదర్ ఎ. మారెడ్డి, రివరెండ్ పాదర్ పి. బాలిరెడ్డి అటపోటీలను పరిశీలించారు.

పాఠశాల రెక్టర్ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం పాఠశాలలో 1800 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారిలో అర్హులైన పేద విద్యార్థులకు 216 మందికి ఉచిత వేతనాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు. పాఠశాల భవనాలను నిర్మించవలసిందిగా ఆయన పాఠశాల సంఘాన్ని కోరారు. ఎక్కువమంది విద్యార్థులకుఉచిత వేతనాలను మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర పాంమిక సంక్షేమశాఖ ఆయుక్తులు డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి రామచంద్రన్ అటపోటీలలో గెలిచినవారికి బహుమతులను ప్రదానం చేశారు.

ఆంధ్రా యువతీ మండలి ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 19

ఆంధ్ర యువతీ మండలి వార్షసత్య సమావేశం రేపు సాయంకాలం 5 గంటలకు మండలి హాలులో జరుగుతుంది. ఈ సమావేశంలో కొత్త సంవత్సరానికి మండలి మాతన కార్యవర్గాన్ని ఎన్నుకొంటుంది.

కాశ్మీర్‌పై భద్రతా మండలి పరిశీలనకు పాకిస్తాన్ పట్టుదల

కరాచీ, జనవరి 19

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో చర్చకు ఇండియాలో ఎన్నికలు అయిపోయే వరకు వాయిదా వేయించటానికి పశ్చిమ రాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని వార్తలు ప్రచారం కావటంలో కరాచీలోని పాకిస్తాన్ విదేశాంగ శాఖ, రావల్పిండిలో ఉన్న పాక్ విదేశంగ మంత్రి మధ్యఉన్నత స్థాయిసమాలోచనలు ప్రారంభమయ్యాయి.

పాక్ విదేశాంగ డైరెక్టర్ జనరల్, కాశ్మీర్ వ్యవహారాల ప్రత్యేకాధికారి అజీజ అగాషాహి విన్న రావల్పిండిలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మంజూర్ ఖాదిర్‌తో చర్చలు జరిపారు.

ఈ చర్చల వివరాలను గురించి కచ్చితంగా ఏమీ తెలియనవి, అక్కడి రాజధాని నగరానికి లోగానాదాన్నదే ఇప్పటికీ పాకిస్తాన్ వైఖరిని అక్కడ అధికారులద్వారా తెలుస్తున్నది.

ఈ సమయంలో చర్చకు తేదీనిర్ణయించాలని ఒత్తిడి తేవటమంటేనే పాకిస్తాన్ అనేకా వర్గాలద్వారా తెలుస్తున్నది.

అందుచేత కాశ్మీర్ సమస్యపై పరిశీలన జరపే విషయాన్ని వచ్చేనెలకి వాయిదా వెయ్యాలని పాకిస్తాన్ ఆంగ్లపత్రికలలో కొన్ని వత్రికలలో వదినవస్తూంది కనుక కాదని తేలుతెల్లమవుతున్నది.

దారి దోపిడికి 6 నెలల శిక్ష

హైదరాబాదు, జనవరి 19

ప్రయాణికుల్ని ఒకరిని అటకాయించి డబ్బు దోచుకున్న అభియోగంపై తహసీల్ అలీఖాన్ అనే వ్యక్తికి నగర రెండవ మేజిస్ట్రేటు శ్రీ జగన్నాథరావు ఆరు మాసాల కఠిన శిక్షను విధించారు.

తగినంత సాక్ష్యం లేనందున వయ్యిడి ఓన్ఆ, అమ్రుగైరన్ అనే ఇద్దర్ని విడుదల చేశారు

వారు ముప్పుడు గత సంవత్సరం మార్చి నెలలో విజాయాబాద్ నుంచి కొత్త పేటకు వెడుతున్న రాములు అనే ప్రయాణీకుణ్ని అటకాయించి అతనివద్ద నున్న 360 రూపాయలను దోచుకున్నట్టు నేరారోపణ చేశారు.

నైరోబీలో భారత ప్రదర్శనశాల

న్యూఢిల్లీ, జనవరి 19

నైరోబీలో భారత ప్రభుత్వానికి చెందిన ఒక శాశ్వత ప్రదర్శన శాలను భారత కమీషనరు శ్రీ కె. ఆర్. ఎస్ విలావాలి ప్రారంభించారు. ఈ ప్రదర్శనశాల వాణిజ్య సమాచార కేంద్రంగా కూడా పని చేసుంది. ఈ ప్రారంభోత్సవానికి 600 మంది పెద్దలుకూగా హాజరయ్యారు

రోడ్డుప్రమాదాల నివారణ

(1వ పేజీ తరువాయి)

పణాళికాకాలంలో ఈవిధంగా రోడ్డుద్వారా రవాణా చేస్తున్న బొగ్గు 60 లక్షల టన్నుల వరకు పెరగగలదని భావిస్తున్నారు. రోడ్డుద్వారా బొగ్గును చేరవేసినట్లయితే ఖర్చు ఎక్కువవుతుందనే భయంచేతనే వినియోగదారులు రోడ్డుద్వారా బొగ్గు రవాణాను వ్యతిరేకిస్తున్నారని. అందుచేత బొగ్గు రవాణాకు సంబంధించిన కమిటీ చేసిన సిఫార్సులను అమలు పరచటానికి తీసుకోదగిన మొదటిచర్య చార్జీలను సమస్థాయికి తీసుకొని రావడమేనని ఆయనఅన్నారు. ఇందు నిమిత్తం వీలైనన్ని ఎక్కువ వర్తకులపైన భారీ వాహనాలను, ట్రక్కు ట్రైలర్లను, ఒకదాని కొకటి అతికించిన వాహనాలను నడపటానికి అనుమతివివ్వాలి.

ఆయా రాష్ట్రప్రభుత్వాలతో సంప్రతించి రవాణాశాఖవారు సముచితమైన పథకాన్ని రూపొందించాలని కోరటంజరిగినది.

అనేక రాష్ట్రాలగుండా ప్రయాణం చేస్తూ అదనపు ఎగుమతి దిగుమతి చేసుకొని కిటాలపై ఆ రాష్ట్రాలు ఎన్ను విధించరాదని, విధాయ్ చేశారు. ఈ నిపాయల వివరాలు అమలు ఎలాగే విధానం అంతర్రాష్ట్రీయ రవాణా కమిషను నిర్ణయించాలన్నారు.

పార్యమైనంత వరకూ, తణిఖీ కేంద్రాలకు కనిష్ట సంఖ్యకు తగిన సంచార దళాల ద్వారా ఆకస్మిక తణిఖీలు జరపాలన్నారు. తణిఖీ కేంద్రాలు తప్పనిసరి అయిన చోట తణిఖీ నిమిత్తం శకటాలు రోడ్డు కడ్డంగా నిలబడ కుండా ఆ కేంద్రాలను వర్క్షాపు రోడు చేయాలన్నారు.

నమర్గిగా నడిపే విడి మోటారు యజమానులు ఉమ్మడి స్టాండులు, బస్సు నిలిచే స్థలాలు ఏర్పాటు చేసే దూర ప్రయాణపు వర్తకులు చేయడంలో వారికి ప్రాధాన్యం యివ్వాలని సరళమైన హామీ రిజర్వు పెర్మిట్ ఎన్ను వసూలు చేసే పద్ధతిని తిరిగి వాలాలన్నారు.

సదస్సు యాత్రికుల ప్రత్యేక శకటాలు యథేచ్ఛగా ప్రయాణాలు సాగించడానికి అవసరమైన సౌకర్యాలను వసతిని ఏర్పాటు చేయడానికి యీ సమావేశం ఒక సంఘాన్ని ఏర్పరించింది. రాష్ట్ర రవాణా సంస్థలు ఎలాంటివి సర్వీసులవారు ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించని చోట్ల స్థానిక సంస్థలు కల్పించాలన్నారు.

ఎల్లికోటలో కవి సమ్మేళనం

న్యూఢిల్లీ, జనవరి 19

భారత రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాల సందర్భంగా జనవరి 26 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అఖిల భారతీయ సమ్మేళనము (అఖిల భారత హిందీ కవుల గోష్ఠి) జరుగుతుంది ఈ కవి సమ్మేళనానికి శ్రీ ఉదయశంకర్ అధ్యక్షత వహిస్తారు. దీనికి లక్షియకు మూడు వేల కవిత్వాలు.

ఈ సమ్మేళనంలో పాల్గొనవలసి దిగా కోరుతు పంపిన ఆహ్వానాలకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది సుప్రసిద్ధ హిందీ కవులు అంగీకారం తెలిపారు. వీరిలో రామధారీ సింగ్ దినకరు సుమిత్రానందన్ పంత్, భగవతీచరణ్ వర్మ నరేంద్రశర్మ, గోపాల్ ప్రసాద్ వ్యాసి, గిరిజాకుమారి మాథుర్, గోపాలకృష్ణన్ కౌర్ రామ్‌కుమార్ చతుర్వేది "దంబల్" కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా కవిసమ్మేళనంలో పాల్గొనే కవులందరి పద్యాలు చేర్చి ఒక ప్రత్యేక సంచికను కూడా వెలువరిస్తారు.

ప్రభుత్వోద్యోగితో పాటు నలుగురు వ్యాపారులకు శిక్ష

ఫ్యోర్జరీ కేసు

న్యూఢిల్లీ, జనవరి 19

ఢిల్లీకి చెందిన నలుగురు వ్యాపారస్థులకు దిగుమతులు, ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక గుమాస్తాకూ ఆరునెలల పరకు కఠిన జైలు శిక్ష, వీరందరికి కలిపి మూడు కేసులు మొత్తం రూ. 7000లు జరిమానా విధించారు.

జయపాల్ గుప్తా, పవన్‌దాస్ అనే ఇద్దరు వ్యాపారస్థులు ఆర్. కె. గుప్తా అనే గుమాస్తాతో కలసి సక్రమమైన దిగుమతి లైసెన్సు లేకుండా పైగా న్యూఢిల్లీలోని దిగుమతుల, ఎగుమతుల చీఫ్ కంట్రోలు కార్యాలయం నుంచి దొంగ అయినట్లుగా కనిపించే రుక్షిదారులను వరి టీ ఒకటి సృష్టించి బ్రిటన్ నుంచి చెరకు ప్రెస్ పరికరాలు దిగుమతి చేసుకొనే రవి ఇరు కేసులో నేరం అరోపించబడింది.

మరో రెండు కేసులో నిందితులు హెచ్ కె గుప్తా, బి ఎస్. గుప్తాలతో కలిసి నిన్నటి ప్రాతిపదికం ద్వారా దిగుమతుల, ఎగుమతుల చీఫ్ కంట్రోలు వద్ద నుంచి రెండు దిగుమతి లైసెన్సులు సంపాదించాడు ఆ విధంగా సంపాదించిన లైసెన్సులలోని అంకెలను మార్చి వాటి విలువ పెంచారు.

దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సంస్థ, కేంద్ర దర్యాప్తు శాఖ ఈ కేసుల విషయమై దర్యాప్తుచేసి నిందితులపై కోర్టులో కేసు పెట్టారు.

సింహళానికి బదులు ఇచ్చిన భారతనౌకా దళాధికారి దుర్మరణం

కొలంబో, జనవరి 19

సింహళానికి బదులు ఇచ్చిన భారతనౌకా దళాధికారి కమాండర్ జె. పి. కనగట్ ఆయన 14 ఏళ్ల కుమారుడు సి లో స్తూర్పు కోస్తాలో టిన్‌కోవతి సమీపంలో సమీపంలో మునిగిపోయారు.

ప్రణాళికా లక్ష్యాల ప్రచారావశ్యకత

(o)

నగరంలో గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ ఎమ్. పి. పాయ్ ఉద్బోధ

హైదరాబాద్ జనవరి 19

పంచవర్ష ప్రణాళికలను విజయవంతంగా అమలు జరపడానికి ప్రజా సహకారం అత్యంత ఆవశ్యకం దీనిని సాధించటానికి ప్రణాళికల లక్ష్యాలను విరివిగా ప్రచారం చేయవలసిఉంది అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి. పాయ్‌నేడు ఇక్కడ అన్నారు

ప్రాంతీయ ప్రణాళిక ప్రచార కార్యాలయంలో ఏర్పాటయిన గోష్ఠిని ప్రారంభిస్తూ సమాజాభివృద్ధి ప్రణాళికపై మాట్లాడుతూ ప్రణాళికా పత్రకాలు తన అభివృద్ధికి ఏ విధంగా ఎంతవరకూ దోహదం చేస్తున్నాయి అని పౌరులు తెలుసుకోవటం చాలదనీ, వాటిని అమలు జరపడంలో సహకరించాలనీ, అవసరమైతే వ్యక్తిగతమైన సలహాలను శ్రీ పాయ్ ఉటంకించారు.

గోష్ఠి అధ్యక్షుడు ఆచార్య ఎస్. వి. అయ్యర్ ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయాలలోని ప్రణాళికా గోష్ఠులు తగినంత ఆర్థిక సహాయం లేనందున ఆశించిన ప్రయోజనాలను సాధించ లేదన్నారు.

ప్రణాళికా ప్రచార ప్రాంతీయ అధికారి శ్రీ సి పి. హెచ్. రావు సదస్యులకు స్వాగతం చెబుతూ ప్రణాళికా ప్రచారానికి వివిధ వర్గాల ప్రతినిధుల సహకారాన్ని పొందేందుకే ఈ గోష్ఠిని ఏర్పాటు చేశారని తెలిపారు.

శ్రీ సి. ఎల్. బండారి వందన సమర్పణ చేశారు. డా మెటరీ చిత్రప్రదర్శనకూడా ఏర్పాటు చేశారు.

కావలెను

అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. పెద్దపెద్ద వాహనాలను నడుపడానికి లైసెన్సు ఎడాప్టర్ మెటీరియల్, మంచి నడతను కలిగిఉండాలి. దరఖాస్తులను పోస్ట్ బాక్సు నెం. 1801. మద్రాసు-1.

మద్రాసులో ఉన్నప్పుడు

GUPTAS' AJANTA HOTEL

82, రాయపేట హైరోడ్

ఆధునిక సౌకర్యాల మధ్య నివసించడానికి స్వంత ఇంట్లో ఉన్నట్లనుభూతిని పొందడానికి

ఫోన్ : 84491—2 లైన్లు

KRCOGA 2

ఆహారకొరతను తీర్చడంలో మొక్కజొన్నప్రాముఖ్యం

శ్రీశంకర్ వివరణ

హైదరాబాదు, జనవరి 19

దేశంలో ఆహార ధాన్యాల కొరతను తీర్చటంలో మొక్కజొన్న పంట ప్రముఖ పాత్రను వహిస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఉపాధ్యక్షుడు శ్రీ వి. శంకర్ నేరేక్కడఅన్నారు.

అంబర్‌పేటలోని జొన్న పంట పరిశోధక కేంద్రంలో మాతనంగా కనిపెట్టిన "దక్కన్ మొక్కజొన్న" ధాన్యాన్ని శ్రీ శంకర్ విడుదల చేశారు.

ధాన్యాన్ని అమెరికాలో పండే "డెంట్" జాతి దక్షిణ అమెరికాలో పండే "ఫ్లింట్" జాతి మొక్కజొన్నను మిశ్రమంచేసి ఈ కొత్తరకం పంటను ఈ కేంద్రంలో కనిపెట్టాము. రుచిలోను ఇతర గుణాలు ఈ మొక్కజొన్న ఈ ప్రాంతంలో లభించేదానికన్నా విలువైనంగా ఉంటుంది పలసాయం ఎక్కువ తెగుళ్ళనుంచి నిరోధించుకునే శక్తికూడా ఈ జొన్న పంటకు అధికంగా ఉంటుంది.

భారత ప్రభుత్వం, రాక్‌ఫెల్లర్ సంస్థ సహాయంతో నెలకొల్పిన జొన్నపంట పరిశోధన కేంద్రాలలోను ఇది ఒకటి తక్కిన మూడు ఉత్తర రాష్ట్రాలలో ఉన్నాయి

మొక్కజొన్న, బియ్యం గోధుమకంటె పుష్టికరమైన ఆహారధాన్యమని ప్రాచీన వీక్షణంలోనే పశు, జొన్నలను ఆహార పదార్థంగా ఉపయోగించేవారని శ్రీ శంకర్ అన్నారు. న్యూయార్క్‌నాత ఫెల్లర్ సంస్థ వ్యవసాయశాస్త్ర విభాగ డైరెక్టరు డాక్టర్ ఎ. హెచ్. మోవ్‌సన్, న్యూఢిల్లీలోని రాక్‌ఫెల్లర్ సంస్థ వ్యవసాయ వితకాల డైరెక్టరు డాక్టరు రాల్స్‌కమింగ్స్‌తో ఉత్సవానికి హాజరయ్యారు.

20 సంవత్సరాల క్రితం పాంభమైన ఈ పరిశోధన నేటికి పరిణమించిందని భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ అదనపు కమీషనరు ఉన్నారు.

ఈ రాష్ట్రవ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి ప్రసంగిస్తూ దేశంలో మొక్కజొన్న ఉత్పత్తికి, సంపత్తికి సంబంధించి మేజరకం ఎత్తనాల వంటను భారత ప్రభుత్వం స్థాపించినట్లు తెలిపారు మనరాష్ట్రంలో ఈ పథక నిర్వహణకు రాక్‌ఫెల్లర్ సంస్థ మూడు లక్షల రూపాయల విడుదలచేసే యంత్ర సామగ్రిని విరాళంగా ఇచ్చినదని, శాస్త్రవేత్తలను సంపందని అన్నారు.

ఈ పంటను విస్తృతం స్థాయిలో కరీంనగరు జిల్లాలోని మేడిపల్లి గ్రామంలో ప్రయోగాత్మకం పండను పండిస్తున్నారని, క్రిందటి పంట కాలంలో 10 ఎకరాలకు 19'62 పౌన్ల విత్తనాలను పాను ఒక్కంటికి 75 నయాపైసల చొప్పున విక్రయించారని తెలిపారు.

నుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు తరించ లేనంత ఎక్కువైంది నేను నరికిన వన చేశాను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సు పీపా కోసం నలభైసారి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లితిని ఈ దుర్మార్గపు పెప్సు బిళ్లలను దప్పకుండా రించుచుండగా, నా దగ్గు మాయమైంది.

అందరి శమనకర ఆదేశులు క్రమంలను నిర్మాణించిన పెప్సు గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సు ఎల్లప్పుడూ దగ్గి దుండుకొంటున్నాను.

పెప్సు

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, పొడుము పడిపోయేటి, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును

సి ఇ పులోపోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి,

తిరుపతి విద్యార్థుల సమ్మె కొనసాగింపు

(o)

వైస్ ఛాన్సలర్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బొమ్మల దహనం

హైదరాబాద్, జనవరి 19

తిరుపతి కళాశాలల విద్యార్థులు సమ్మెను కొనసాగిస్తున్నట్లు ఇక్కడికి వార్త లందాయి

పశ్వవిద్యాలయ రిజిస్ట్రారు హామీని పుస్కరించుకొని కర్నూలు, కడప, అనంతపూరు కళాశాల విద్యార్థులు నిన్నటి సమ్మె విరమించారు.

శ్రీ వెంకటేశ్వర పశ్వవిద్యాలయ, ఆర్ట్సు కళాశాలల విద్యార్థులు నిన్న సాయంత్రం, వైస్ ఛాన్సలర్ విద్యావతి మహిళా కళాశాల ప్రిన్సిపాలు బొమ్మలను తగులబెట్టారు.

మహిళా కళాశాల విద్యార్థులను కూడా సమ్మెలో పాల్గొనవలసిందని కోరటానికి విద్యార్థి సమితి కార్యదర్శిలో సంప్రదించేందుకు వెళ్ళిన విద్యార్థులకు ప్రిన్సిపాలు అనుమతి ఇవ్వలేదు.

సాయంత్రం సుమారు 400 మంది విద్యార్థులు మహిళా కళాశాల వద్ద చేరి, విద్యార్థులను తీసుకు వెడుతున్న రెండు బస్సులను అడ్డగించి, సమ్మెలో చేరవలసిందిగా కోరారు

మదనపల్లి బిసెంట్ థియోసాఫికల్ కళాశాల విద్యార్థులు నిన్న తరగతులకు హాజరు కాలేదు.

తిరుపతి ఆర్ట్సు కళాశాలలో నిన్న ఉదయం 13 మంది, సాయంత్రం ముగ్గురు మాత్రమే తరగతులకు హాజరయ్యారు.

జాతీయ కళా ప్రదర్శనం

రేపే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 19

లలిత కళా అకాడెమీ యీ యేడాది తొలిసారిగా తన వార్షిక కళా ప్రదర్శనాన్ని రవీంద్ర భవన్‌లోని తన కొత్త ప్రదర్శన మందిరంలో ప్రారంభం చేస్తోంది. భారత ఉపరాష్ట్రపతి, డాక్టర్ రాధాకృష్ణన్ యీ ప్రదర్శనానికి యీ నెల 21వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ ప్రదర్శనకు వచ్చిన కళాఖండాలలో ఏది ఉత్తమ ప్రమాణంలో లేనందున అకాడెమీ స్వర్ణపతకం బహూకరణను నిలిపివేయాలని కొద్దికాలం క్రితం తన నిర్ణయాన్ని పూర్తి చేసుకున్న న్యాయమూర్తుల సంఘం నిర్ణయించింది. పదిమంది కళాకారులకు వెయ్యేసి రూపాయల బహుమతులు యివ్వాలని సిఫార్సు చేశారు. అందులో ఎమ్. రెడ్డెప్ప నాయుడి చిత్రపటం "ఇతర జంతువులతో పాము" అన్న పేర్ల చిత్రం కూడా వుంది.

"డక్కన్ క్రానికల్" పత్రిక కాపీహోల్డర్ పై దౌర్జన్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

"డక్కన్ క్రానికల్" పత్రికలో కాపీ హోల్డర్ అయిన గుర్రప్పస్వామి అనే అతను నిన్నరాత్రి డ్యూటీచేసి తెల్లవారుజామున ఇంటికి వెడుతుండగా పాత్రుడు లేన్ వద్ద ఎవరో ఎవరో తెలియని వ్యక్తి అయినను కొట్టాడు.

ఆ వ్యక్తి దాడికి కారణమేమీ లేదని తెలుస్తున్నది. ఈ అత్యాచారంలో గుర్రప్పస్వామి ఎడమ కంటిపై గాయం తగిలినట్టు, కింటద్వారా బ్లైన్డు తెలుస్తున్నది పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినది. దర్యాప్తు జరుగుతున్నది.

అసెంబ్లీ స్పీకర్ నామినేషన్

విజయవాడ, జనవరి 19

విజయవాడ దక్షిణ వియోజకవర్గం నుండి అసెంబ్లీకి పోటీచేస్తున్న కానక్క పార్థసారథి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

విజయవాడ పట్టణం ఉభయ వియోజక వర్గాలలో ఇంతవరకు 13 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వారిలో ఈ క్రింది ప్రముఖులు ఉన్నారు.

విజయవాడ - దక్షిణం :- శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు (కాంగ్రెసు), కాట్రగడ్డ రాజగోపాలరావు (కమ్యూనిస్టు)

టి. జాన్నాధం (స్వతంత్రపార్టీ).

విజయవాడ - ఉత్తరం :- శ్రీయుతులు మరిపిళ్ళ టి (కాంగ్రెస్). టి. పోతరాజు (కమ్యూనిస్టు), కే. వెంకయ్యస్వతంత్రపార్టీ

విజయవాడ లోక్‌సభ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసినవారి పేర్లు యిక్కడ యిస్తున్నాము.

శ్రీయుతులు కె. యల్. రావు (కాంగ్రెస్), నందూరి ప్రసాదరావు (కమ్యూనిస్టు), తోట వెంకటేశ్వరరావు (జనసంఘం), ఉత్తలూరి రామశాస్త్రి (స్వతంత్ర

ఎల్లారెడ్డి వియోజక వర్గంనుండి అసెంబ్లీకి పోటీ చేస్తున్న దెవ్వూటి సీతారామ్ శ్రీమతి టి యస్. పద్మాక్షమ్మ తన నామినేషన్ పత్రాలను కామారెడ్డి రెవిన్యూ డివిజనలు అసిస్టెంటుకు నేడు స్వయంగా దాఖలు చేశారు.

ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన వారిలో ఎల్లారెడ్డి మున్సిపలు చైర్మన్ శ్రీ మహమ్మాదీ మోహిన్, ఎల్లారెడ్డి రాలకా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ లక్ష్మీగౌడ్ వున్నారు.

రాజమండ్రి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ పోతుల వీర భద్రరావు, ప్రజాపార్టీ అభ్యర్థిగా శ్రీ శ్రీపాద అదిపట్టాభిరామారావు. అనపర్తి వియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి, డిమ్మి అభ్యర్థిగా శ్రీ పరాల సత్యనారాయణరెడ్డి, జనసంఘ అభ్యర్థిగా శ్రీ రెడ్డి వెంకటనారాయణ ప్రసాద్ నిన్న నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

నెల్లూరు లోక్‌సభ (రిజ) స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ బి. అంజయ్య నెల్లూరు శాసనసభ స్థానానికి, కమ్యూనిస్టు అభ్యర్థులుగా శ్రీ

వ్యాపార సరళి

కొత్తూరు సితయ్య గుప్త

ఫోన్ : 4255

శుక్రవారం 19 1 1962

200 కిలోగ్రాముల తూకంలో

వస్త్రపయ్యం పాత	68-00	84-00
వస్త్రపయ్యం కొత్త	58-00	63-00
ముతక బియ్యం	48-00	50-00
అప్పుడుబట్టు	49-00	53-00
19 నెం. బియ్యం	49-00	55-00
గొట్టె	—	—
24 నెం. బియ్యం	68-00	71-00
యం కె కె బియ్యం	67-00	69-00
తరుమ బియ్యం	61-00	63-00
డి. బి	66-00	67-00
కె 12	62-00	64-00
తెల్ల తొన్నలు	42-00	44-00
వస్త్రీ	36-00	38-50
వస్త్ర	33-00	37-00
పెసలు	150-00	132-00
కందులు	41-50	43-14
ఎర్ర కందులు	35-00	50-50
పెసలు	38-00	45-00
మినుములు	60-00	66-00
అంకెర	—	—
పెసగలు	48-70	49-00
ఉలవలు	26-02	—
నెల్లం	26-75	32-50
మిర్చి	80-00	125-00
చింతపండు	32-00	115-00
ఉల్లిగడ్డ	11-00	15-00
గోధుమ	60-00	60-00
ఎర్ర గోధుమ	—	—
మక్క గోధుమ	62-00	64-00
తుమపులు	50-00	52-50
నువ్వులు	110-00	125-00
ఇలాచివలుతు కొ	77-00	80-50
.. పెద్దవి	98-00	102-00
జీలకర్రలు	67-00	68-50
పత్తి గింజలు	36-25	35-00
మూవె 19 కి గ్రా	18-75	—
పెద్ద కందివస్త్ర	59-00	60-00
చిన్న కందివస్త్ర	52-00	53-00
మిసర వస్త్ర	54-00	57-00
సెవరవస్త్ర	59-00	63-00
పెసగ వస్త్ర	52-00	58-00
16 పెసగవస్త్ర	62-00	64-00
బంకవస్త్ర కొ	48-00	48-50
కవియాలు కొ	55-00	60-00
ఇలాచికాయ	68-00	—7000

దెబ్బిడ భూమయ్య బారాయణ

వెండి బంగారం నగల వర్తకులు

సిద్దంబర్ బజార్

ఫోన్ 5260

బేసరు బంగారం 10 గ్రాములకు	116-50
పిసోన్ మార్కు తిన్న 10 గ్రా	116-75
వెండి 1 కి లో	210-50
.. 10 గ్రాము	2-12
వసరసు	95-00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జనవరి 19

బులియన్ :	
వెండి రేటు	211-35
వాయిదా	—
బంగారం రేటు	117-20
వాయిదా	116-80
వసరసు	97-50

వర్తక రేటు (స్టాండర్డ్ రేట్)

బెంగాల్ రేటు	239-00	263-00
దోలేరా	218-00	219-00
జరిల్లా మార్చి	229-00	256-00
బిజయాప్రోడ్	250-00	293-00

మూవె గింజలు (పాయిదా

అమదాబాద్ (మూ)	177-00
పేరు పెసగ (జ)	215-00
అవిశె (మూ)	39-06
వర్తక గింజలు (జ)	107-50

మూవె గింజలు (రెడీ)

పేరు పెసగ పెద్దవి	45-37
.. (చిన్నాం)	47-25
కోరమండల్	48-37
అవిశె (పెద్దవి)	43-37
.. (చిన్నవి)	41-75
అమదాబాద్ (మద్రాసు)	36-75
.. (పెద్దవి)	34-37
పేరు పెసగనూనె రెడీ	19-60
అవిశెనూనె రె	19-50
అమదం మొదటిది	16-70
.. రెండవరకం	16-20
కొబ్బరి మూవె	25-50
మిరియాలు (..)	168-00
పొగడవం	2200-00
తర్పూరం (రెడీ)	21-00
లవంగాలు	275-00
రాగితుక్కు	475-00
సీసం	136-00
తుత్తునాగం	268-00
తగరం	161-00

పోలీసు శాఖ రక్షణ సర్వప్రాంతి

హైదరాబాదు, జనవరి 19

పగ విమిషాలలో తమ ఆత్మహత్య చేసుకొన వున్నట్లు అదే ఆఫరిపారిగా మాట్లాడు తున్నట్లు తమ హవల్దార్ మండి మిలిటరీ ఉద్యోగి కొకరికి నిన్న ఉదయం అందిన ఒక టెలిఫోన్ వార్త అ దింది.

వెంటనే ఆమిలటరీ అధికారి పోలీసు కంట్రోలు రూమ్‌కు ఈ సమాచారాన్ని తెలిపాడు.

హవల్దార్ ఆనంద భవన్ హోటల్‌లో ఉంటున్నాడని తెలుసుకొని కొద్ది విమిషాలలోనే పోలీసు, ఉద్యోగులు ఆహోటలిను చుట్టు ముట్టారు. కాని వ్యక్తిని తమగోవ లేక పోయ్యారు.

విచారించగా అధికారులు అక్కడికి చేరుకు మూడు విమిషముల ముందరనే సమీపాన ఉన్న ఒక బార్‌లో హవల్దార్ విపరీతంగా తాగి తందనలాడినట్లు తెలిసింది.

ఆత్మహత్య చేసుకొంటానని ఇంతకు ముందు కూడా రెండు పర్యాయాలు ఈ హవల్దార్ తమను బెదిరించాడని ఒక సైనికోద్యోగి పోలీసు ఉన్నతాధికారులతో చెప్పారు.

ఆత్మహత్య చేసుకొంటున్నవాడి పట్టి బెదిరించేనని అందరికీ నమ్మకం కలిగి నప్పటికీ పోలీసులు ఆ ప్రాంతపు పోలీసు స్టేషన్లన్నిటికీ హెచ్చరిక చేసి, ఈ ఆత్మ హత్య జరుగకుండా నివారించాలన్న నెపంతో హుసేన్ సాగర్ మొదలగు కొన్ని ప్రాంతములలో కూడా కాపలాలు కట్టు దిట్టంగా ఉంచారు.

విషం పగిన తరువాత ఈ హవల్దార్ తన యూనిట్‌కు తిరిగి రావచ్చు నను కొంటున్నారు.

డొమినికన్‌లో మరొక తిరుగుబాటు

రోజురోజుకూ ప్రభుత్వాలు మారుతున్న వైనం

సాంటోడొమింగో, డొమినికన్, జనవరి 19

నేడు, డొమినికన్‌లో కొందరు సైనిక వాదికారులు సైనిక తిరుగుబాటుచేసి, అధికారాన్ని చేజిక్కించుకున్నారు గత రెండు రోజులలో డొమినికన్‌లో తిరుగుబాటు జరగడం ఇది రెండవసారి. నిన్న రాత్రి దాదా పొద్దు గడచిన తరువాత ఈ తిరుగుబాటు జరిగింది. డొమినికన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రఫేల్ బోనెరీ ప్రెసిడెంటుగా పదవిని స్వీకరించారు.

అమెరికాచే మరొక అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, జనవరి 19

భూగర్భంలో అమెరికా జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షల కార్యక్రమంక్రింద నిన్నటి దినం 10 వ అణ్వస్త్ర పరీక్షను అమెరికా జరిపింది. ఈ పరీక్ష నెవాడా ప్రాంతంలో జరిపినట్లు అమెరికా అణుశక్తి సంస్థ ప్రకటించి ది.

గుజరాత్ ముఖ్య మంత్రి నామినేషన్ దాఖలు

గుజరాత్, జనవరి 19

అమేరి శాసన సభ నియోజక వర్గం నుంచి పోటీచేసేందుకై గుజరాత్ ముఖ్య మంత్రి దాక్టర్ జీవరాజ్ మెహతా తన నామినేషన్ దాఖలు చేశారు.

బరోడా జిల్లాలో నిండ పారీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 37 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

'సంజీవరెడ్డి వంటి నాయకులతో పోటీ మా అభిమతం కాదు'

అధికారపక్షం కూడా ఇట్టి మర్యాదనే ప్రదర్శించాలని ఆచార్యరంగా అభిభాషణ

హైదరాబాదు, జనవరి 19

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి వంటి ప్రముఖ నాయకులకు ఎన్నికలలో పోటీపెట్టి వారిని ఓడించడం స్వతంత్రపార్టీ అభిమతం కాదనీ అటువంటి పైఖరినే తమ పార్టీపట్కకూడా ఇతరులు ప్రదర్శిస్తారని తను ఆశిస్తున్నానని ఆచార్యరంగా నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ప్రోగ్రాములు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సంజీవరెడ్డికి స్వతంత్రపార్టీ తమ అభ్యర్థిని పోటీ పెట్టకు దా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆచార్యరంగా పై విధంగా అన్నారు.

అయితే రక్షణ మంత్రి కృష్ణమేనన్ బొంబాయి ఉత్తర నియోజక వర్గంలో ఈ సూత్రాన్ని పాటించలేదని అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రతిష్ఠ గలిగినవాయకుడుగా ఆయనను మేమెన్నడూ పరిగణించలేదు అని అన్నారు.

స్వతంత్రపార్టీ "హెలికాప్టర్ పార్టీ" అని ప్రధాని చేసిన అపిదూషణను ప్రస్తావిస్తూ ఉన్న ఆ ఒక్క హెలికాప్టరు నడిపే పైలటుకు కూడా ప్రభుత్వం లైసెన్సు ఇంత వరకూ మంజూరు చేయలేదన్నారు.

తమ పార్టీ అధికారంలోనికి వస్తే ప్రభుత్వ రంగంలోని కొన్ని పరిశ్రమలను ప్రైవేటీకరించ గలమన్నారు. కాని వీటి జాబితాలో పరిశ్రమలను మాత్రం పేర్కొనలేదు అయితే ఈ కార్యక్రమంనుంచి ఇనుము ఉక్కు కర్మాగారాలను మినహాయించారు.

"బాధ్యులైన నాయకులు మరో పార్టీని దుయ్యపట్టడం శోచనీయం"

ప్రవర్తననియమావళినిత్రుంచించడమేనని ఆచార్యరంగానిశితవిమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

కొందరపాటుతనంతో ఆసంబద్ధంగా ఒక రాజకీయ ఇష్టిని బాధ్యులైన మరొక పార్టి నాయకులు దుయ్యబట్టడం శోచనీయమనీ, ఎన్నికలకై కుదుర్చుకొన్న ప్రవర్తన నియమావళిని తన్నివా త్రోసి రాజనడమేనని అఖిల భారత స్వతంత్ర పార్టీనాయకుడు ఆచార్యరంగా నేడిక్కడ విశదంగా వివరించారు.

వర్తకులలో ఇటీవల ప్రకటితమైన పథాని నెహ్రూ ప్రకటనలపై వ్యాఖ్యానిస్తూ అమ్మకం ఎన్ను పూర్తిగా రద్దుపరచకుండా స్వతంత్ర పార్టీ కంకణ కట్టుకొన్నదనడం పొరపాటనీ కాదనీ, భూస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణను స్వతంత్ర పార్టీ ఆశయమనీ ఆరోపించడం దురదృష్టమనీ అన్నారు.

నేటి ఉదయం రంగారెడ్డి జిల్లా పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆచార్యరంగా పై విధంగా అన్నారు.

భూమి పన్నును పూర్తిగా రద్దుచేయనే ఉద్దేశం కాదనీ అమ్మకం పన్ను రద్దు చేసే హామీనీ కాదనీ స్వతంత్రపార్టీ ఎన్నడూ ఇవ్వలేదనీ ఆచార్యరంగా వివరించారు.

బెర్లిన్‌పై రష్యా వైఖరి

గణనీయమైనమార్పు కాదనిరన్క్ భావం

వాషింగ్టన్, జనవరి 19

బెర్లిన్‌సమస్యపై రష్యావైఖరిలో గమనించదగిన మార్పు ఏమీలేదని కాని అందోళన చెందవలసిన పరిస్థితి మాత్రంలేదనీ అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ విన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ మధ్యకాలో రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో, అమెరికా రాయబారి థాంప్సన్‌లమధ్య జరిగిన సంప్రదింపుల ద్వారా ఈ విషయాన్ని తాను గ్రహించ నన్నారు.

అంగోలాలో తీవ్ర ఘర్షణలు

లువాండా, అంగోలా, జనవరి 19

అంగోలా ని తరువ్య ప్రాంతంలో అనేక ప్రదేశాలలో పోలీసులకు అంగోలా జాతీయవాదులకు మధ్య ఘర్షణలు జరిగి, జాతీయవాదుల పక్షానికి చాలా నష్టం సంభవించినట్లు లువాండా వార్తలు తెలుపుతున్నవి

5 గురు కాంగో సైనికుల కాల్చివేత

ఎలిజబెత్‌విల్, జనవరి 19

కమాండర్ ఇండోలాలు ఉత్సాహ పాత్రులైన అయిదుగురు జాతీయ కాంగోలీస్ సైనికులు విన్నటి దినం అల్బర్ట్‌విల్‌లో కాల్చివేయబడ్డారు. గిజెంగా ఆప్తుడైన కెప్టెన్ ఆదేశానుసారం వీరు కాల్చివేయబడ్డారు.

రక్షణకై గిజెంగా అభ్యర్థన

సమితి నిరాకరణ

లియోపాల్డ్‌విల్, జనవరి 18

ప్రస్తుతం స్టాన్లివిల్‌లో గృహ నిర్బంధంలో ఉన్న ఎదిమ్మటుడైన కాంగో ఉప ప్రధాని శ్రీ గిజెంగా తనకు రక్షణ నివ్వవలసిందిగా నేడు ఆయ్యరినను ఐక్య రాజ్యసమితి నిరాకరించింది సమితి అధికారులు నేడు తెలిపారు.

కాంగో సేనలపై షోంబే ఆరోపణ

మనోనో సమీపంలో

దారుణ హత్యలు జరిగినట్లు

ఎలిజబెత్‌విల్, జనవరి 19

మనోనో పట్టణానికి ఉత్తరంగా ఉన్న కివిలి ప్రాంతం కాంగో జాతీయ సేనా దళాలు ఊహించనివంత మోసపూరిత దారుణ హత్యాకాండను జరిపినవని ప్రెసిడెంట్ షోంబే నిన్న ఆరోపించాడు. ఆయన తన ఆరోపణను ఒక లేఖ ద్వారా కాంగో ప్రధాని ఆదోలాకు తెలియజేశాడు.

"కాశ్మీర్ వివాదం అసలు లేనేలేదు"

ఇండియాలో విలీనమైన నాడే అది పరిష్కృత మైందని బక్షీగులాం మహమ్మద్ వివరణ

హోషియాపూర్, జనవరి 19

భారతదేశ భవితవ్యమే యావత్తు కాశ్మీర్ భవితవ్యమనీ, తద్వారా కాశ్మీరు సమస్య ఏనాడో పరిష్కృత మైందనీ. ఈనాడు అసలు ఆ మీమాంసకే ఆస్కారం లేదనీ అందువల్ల కాశ్మీరులో ప్రజాభిప్రాయ సేకరణ ప్రశ్న ఉదయించ నవసరం లేదనీ కాశ్మీరు ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు

కాంగ్రెస్ ప్రచారకార్యక్రమానికి నిన్న ఇక్కడి ప్రారంభోత్సవం చేస్తూ కాశ్మీరు ప్రధాని బక్షీగులా మహమ్మద్ పైవిధంగా అన్నారు

భద్రతామండలిలో కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ ప్రతిపాదించే విషయాన్ని ప్రస్తావిస్తూ, దానిని దురాక్రమణదారుగా పేర్కొని ఇంతవరకూ ఆక్రమించిన భారత భూభాగాన్ని తక్షణమే ఖాళీ చేయవలసిందని అందితంగా పాకిస్తాన్‌కు సమితి ఆదేశించాలన్నారు

గత 14 సంవత్సరాలలో పాకిస్తాన్ ప్రభుత్వాలు పది మానవస్పటికీ దాని దేశంలో కాశ్మీర్ అంతర్భాగమని గుర్తించలేదని ఆ దాలా బహిరంగపరచలేగత రాతి ప్రసంగిస్తూ బక్షీ అన్నారు

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ వంటివారు రెండు రోజులపాటు పర్యటిస్తున్నారు. పాకిస్తాన్ మిలిటరీ పరిపాలకులు కాశ్మీరు ప్రజలకు భయపడే ఆ సమస్యను అంతర్జాతీయ సమితిలో ప్రతిపాదించ నున్నారన్నారు.

కాశ్మీరులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నా ఇంకా రిఫరెండ్ అటూ ఘోషిస్తూ దేశం విదారకరమని బక్షీ ఉద్ఘాటించాడు

మిషనరీల హత్యోదంతం :

కిండులా వద్ద పెద్ద ఎత్తున సైన్యాల సమీకరణ

భారత విమానం గూఢచారి యానం జరుపగా కానవచ్చినట్టు వార్త

లియోపాల్డ్‌విల్ జనవరి 19

ఉత్తర కాటంగాలో "కాంగోలో" వద్ద 19 మంది మిషనరీలను హత్యకు కారణ భూతులైన వారిని అన్వేషించే విషయంలో కాంగో ప్రభుత్వానికి సహాయం చేయడానికి సమితి అంగీకరించింది.

ఇది ఇలా ఉండగా, నిన్నటి ఉదయం, ఒక ఇండియా జెట్ విమానం కాంగోలో కిడూ ప్రాంతంపై రహస్యంగా ఎగిరి, కిడూ విమానాశ్రయం చుట్టూ అనేక సైనిక దళాలు సమీకరించబడి ఉండడాన్ని కనుకొన్నది.

ఈ హత్యా సంఘటన జరిగిన తరువాత కాంగోలో ప్రాంతంలో రోమన్ కాథలిక్ మిషనరీలలో కూడా ఆందోళన ఎక్కువగా సాగింది. ఈ హత్యా సంఘటన జరిగిన తరువాత మరి 15 మంది మిషనరీల జాడ తెలియకుండా ఉన్నదని కూడా తెలుస్తున్నది.

మున్సిపల్ ఫల పుష్ప ప్రదర్శనం సమాప్తి

రాజమండ్రి జనవరి 19

"రాజమండ్రి పట్టణంలో మధ్య మధ్య నెక్కడా ప్రయోజనకరమైన పెద్ద పార్కులు వేయుటకు తగినంత కాలి స్థలముండలేదు. అందువలన పట్టణాన్ని సుందరవంతం చేయుటానికి పొడలే తమ తమ యిండ్లలో చక్కని తోటలు పెంచాలి" అని నిన్న సాయంత్రం జరిగిన మున్సిపల్ పండ్లు పుష్ప ప్రదర్శనల సమాప్తి వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ - పంచాయితీ రాజ్య డిప్యూటీ కమీషనరు శ్రీ కె.వి పట్టాభిరామన్, పురప్రజలను తేజవరదారు, పట్టణ ముఖ్యవీధి గోదావరి గట్టు పై బాటనూ తక్షణమే విస్తరణవరదాలని అక్రమణలు తొలగించాలనీ, పురమధ్యలోవున్న మురికి పేటలను ఇట్టి పనులన్నీ విజయవాడను రెండు నగరాలలో సౌందర్యవంతం చేయగలిగిన శ్రీ అజిత్‌సింగ్ వంటి ప్రత్యేకాధికారి వచ్చి చేయాలని ఆశి చదరంగంపై ప్రజా ప్రతినిధులే చేయటం యుక్తమనీ, పురపాలక పన్నుల నుద్దేశించి హెచ్చరించారు.

ముందుగా ప్రదర్శనా సంఘ కార్యదర్శి శ్రీ బషీర్ అహమ్మద్ (మున్సిపల్ కమీషనర్) తమ నివేదిక చదివి సమర్పించారు.

పుష్ప-ఫల సంచయ ప్రదర్శనలలోమాదుకాణదారులలోనూ ఎన్నికగన్న వారికి బహుమతి శ్రీ పి రామారావు చదువగా శ్రీమతి భోగ్యమాంబ బహుమతి ప్రదానం జరిపారు.

శ్రీ కాపాని భీమేశ్వరరావు (ప్రకాశం నగరి కు గృహ రామ నిర్వహణలో ప్రకాశస్త్రీకి ప్రథమ బహుమతిగా పెద్ద రజతపాత్ర లభించింది.

శ్రీ యామంగెద్ద వెంకట్రావు దర్శకత్వాన శ్రీ రామన్ కళాసమితి బృందం "చిలుక - గోరువంక" బాలికా పద్మిని పేటకుల ప్రశంసల నందుకొన్నది.

కుమారి దేవీరాణి అనే బాలిక భరత నాట్య విన్యాసం రమ్యంగా జరిగింది.

(స్వ.వి.)

చైనా సైనికులపై ఖంపా విప్లవకారుల దాడి

19 మంది చైనీయుల వధ

భాట్మండూ, జనవరి 19

టిబెట్‌లో రెండు ప్రదేశాలలో జరిగిన పుష్పణలలో ఖంపా తిరుగుబాటుదారులు 19 మంది చైనా సైనికులను వధించినట్టు నిన్న ఇక్కడికి చేరిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

లిస్బన్‌కు ఇండియా లేఖ

గోవాలోని పోర్చుగీస్ ఖైదీలను స్వదేశానికి పంపే విషయంపై

లిస్బన్, జనవరి 19

గోవాలోని పోర్చుగీస్ ఖైదీలను పోర్చుగల్‌కు పంపే విషయంపై తన షరతులను పేర్కొంటూ ఒక నోటీసు ఇండియా నిన్నటి దినం పోర్చుగల్‌కు అందజేసింది. పోర్చుగల్ ఇండియా శేషాభిలాషిగా వ్యవహరిస్తున్న అరబ్ రిపబ్లిక్ రాయబారి ఈ నోటీసు పోర్చుగల్ విదేశాంగ శాఖకు అందజేశారు.

ఇరియన్ సమస్య :

ఉథాంట్ తో చర్చలకు హాలండ్ సంసిద్ధత

పశ్చిమ న్యూగినీకి సెక్రటరీ జనరల్ తనవ్యక్తిగత ప్రతినిధులను పంపాలని డచ్ ప్రధాని అభ్యర్థన

హేగ్ జనవరి 19

ఇరియన్ సమస్యపై ఇండోనీసియాతో ఒకశాంతియుత పరిష్కారానికి వచ్చే నిమిత్తం ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్‌తో సంభాషణలు జరపడానికి హాలండ్ తన సంసిద్ధతను తెలియ జేసింది.

సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ ఒకరిద్దరు వ్యక్తిగత ప్రతినిధులను డచ్ న్యూగినీకి పంపవలెనని కూడా హాలండ్ ప్రధాని అభ్యర్థించాడు. ఇదే అభ్యర్థనను ఇంతకు పూర్వం డచ్ ప్రభుత్వం ఉథాంట్‌కు ముందు సెక్రటరీ జనరల్‌గా ఉన్న శ్రీ హామర్షెల్డ్‌కు చేసివున్నది.



స్పోర్ట్స్ షూస్ 10.95 గాల్స్ 14.95 స్పోర్ట్ చైల్డ్ 7.95

పరుగెత్తే పాదాలకు తగినట్లు తయారుచేయబడ్డ బాటా స్పోర్ట్స్ షూస్ మీద నొంపై నాటికీ నేటికీ చాలా సౌకర్యంగా వుండే డూరో-వెట్ డక్ అప్పర్స్ దళసరి కుషన్‌గల సోల్ జారవు అత్యంత జాగ్రత్తగా చేయబడినవి శ్రేష్టమైనవి బాటా స్పోర్ట్స్ షూస్‌లోనే మీకు లభిస్తాయి

Bata

ఆకాశవాణి

ఆదివారం 21-1-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని; (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ 7-30 "అమరవాణి" 7-45 పి. హెచ్. భీమశంకరరావు: బయోలిన్ 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మార్కెట్యూస్ 8-35 సుబ్బలక్ష్మి సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 "ఎచ్చోంకేలిమే" 9-30 ప్రసార సమాప్తి

12-30 చిత్రగీతి 1-00 రంగస్థల కార్యక్రమము 1-50 తెలుగులో వార్తలు, 2-00 ప్రాదేశిక సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాల వినోదం 3-00 విజయవాడవారి 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 "నగరవాణి" 7-00 తెలుగులో వార్తలు 7-15 పన్నుల శోతలకు 7-30 ఏకతార్ వాటిక (ఉర్దూ) 8-00 తపేలు 8-30 పి. హెచ్. భీమశంకరరావు బయోలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు. 9-30 మ్యూజిక్ ఆఫ్ మోమెంట్ 9-45 పి. హెచ్. భీమశంకరరావు బయోలిన్ 10-00 వాద్యబృందం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోహెర్జ్)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

(ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాదు ఎ వలె 8-30 కె, పుష్ప 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ 7140 కిలోహెర్జ్)

మ 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాదు ఎ వలె వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కె, పుష్ప 8-00 హైదరాబాదు ఎ వలె 9-15 రాగలహరి ;బేగడ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 శ్రీమతి గౌరీపతిశాస్త్రి: వీణ 1-00 విస్పార్ హుసేన్‌ఖాన్, 1-30 లలిత సంగీతం; 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థులకార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కలలత - శ్రోతలకోరిన పాటలు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం 9-30 మ్యూజిక్ ఆఫ్ మోమెంట్ 9-45 శ్రీమతి గౌరీపతిశాస్త్రి : వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

Printed by K. R. Pattabiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press. 36. Sarojini Devi Road Secunderbad. Managing Editor & Publisher K. R. Nandagopal. [illegible]